Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 197 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 10-08-2025 పేజీలు :12 వెల :2/-

## ఎన్టిపిసి పెట్టుబడి

# రూ.80,000 కోట్లు



- సోలార్, విండ్ విద్యుత్ ప్రాజెక్టుల్లో భారీగా పెట్టుబడులు
- ఇక నీటితో పాటు కరెంటు ప్రవాహం
- జలాశయాలు, కాల్వలపై సంప్రదాయేతర విద్యుత్ కేంద్రాలు
- ఫ్లోటింగ్ సోలార్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్రంలో 6,700 మెగావాట్లు

హైదరాబాద్ : రాష్ట్ర రుణ పరిమితిపై కేంద్ర ప్రభుత్వ ఆంక్షలతో సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన కొత్త రుణాల సమీకరణ అసాధ్యంగా మారిన తరుణంలో సొంత ఆదాయ వనరులపై నీటి పారుదల శాఖ దృష్టి సారించింది. ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్య పద్ధతి (పీపీపీ)లో రాష్ట్రంలోని జలాశయాలు, సాగునీటి కాల్వలపై భారీ ఎత్తున సంప్రదాయేతర విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెట్టుబడులకు సుముఖంగా ఉన్నట్టు ఎన్టీపీసీ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి తెలిపింది. ఎన్టీపీసీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రితో శనివారం మర్యాదపూర్వకంగా భేటీ అయింది.

రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులకు ఎన్టీపీసీ సుముఖంగా ఉన్నట్లు ఈ సందర్భంగా ఆ ప్రతినిధి బృందం తెలిపింది. ప్రధానంగా సోలార్, విండ్ విద్యుత్ ప్రాజెక్టుల్లో దాదాపు 80 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ వివరించారు. ఫ్లోటింగ్ సోలార్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్రంలో 6,700 మెగావాట్ల సామర్థ్యానికి అవకాశం ఉందని వివరించగా, రాష్ట్రంలో పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం ఎన్టీపీసీకి అన్ని విధాలా సహకరిస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇటువంటి భారీ పెట్టుబడులు రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తాయని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్టీపీసీకి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పెట్టుబడులు రావడం వల్ల రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణకు, కొత్త ఉద్యోగాల కల్పనకు కూడా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయి. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు భూమిని వినియోగించుకోకుండా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది భూమి కొరత ఉన్న ప్రాంతాలకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు అనుకూలంగా ఉంటాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం తన విద్యుత్ అవసరాల కోసం థర్మల్, జల విద్యుత్ పై ఆధారపడుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న జనాభా, వ్యవసాయ భూముల విస్తీర్ణం, పారిశ్రామిక, సేవా రంగాల వృద్ధి కారణంగా విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఈ పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి థర్మల్ విద్యుత్ కేంద్రాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. 16 జలాశయాలపై 6,700 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్లు : రాష్ట్రంలోని 16 జలాశయాలపై 6,700 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్లు, కాల్వలపై

మిగతా 2లో

# ముంచెత్తిన వాన



2లో

- రాత్రి హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం రహదారులు జలమయం
- అత్యధికంగా అబ్దుల్లాపూర్‌మెట్‌లో 13.5 సెం.మీ వర్షపాతం నమోదు
- రాష్ట్రమంతటా మరో ఐదు రోజులు వర్షాలు
- రంగారెడ్డి జిల్లా తొర్రూరులో అత్యధికంగా 116.5 మి.మీ. వర్షపాతం
- సైదాబాద్ రెడ్డి కాలనీ నీట మునక, స్థానికుల ఇక్కట్లు
- నగరంలోని అనేక రోడ్లు జలమయం, జనజీవనం అస్తవ్యస్తంప్రజలు కొంత ఆందోళన

# అన్ని ప్రభుత్వ భవనాలకు సౌరకాంతులు



2

- ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి
- ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి
- సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలి
- జిల్లా కలెక్టర్లతో విద్యుత్ శాఖ పై డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్

# ట్రంప్-పుతిన్ చర్చలను స్వాగతించిన భారత్




2లో

- అమెరికా, రష్యా అధ్యక్షుల మధ్య కీలక సమావేశం ఆగస్ట్ 15న అలస్కాలో భేటీ కానున్న ట్రంప్, పుతిన్
- ఉక్రెయిన్ యుద్ధం ముగింపుపై చర్చించే అవకాశం భేటీని స్వాగతించిన భారత విదేశాంగ శాఖ
- రష్యా చమురు కొనుగోలుపై భారత్‌కు సుంకాల ఊరట లభించే ఛాన్స్
- సమావేశానికి ముందు ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడిన పుతిన్
- ప్రపంచ రాజకీయాల్లో కీలక పరిణామం




2లో


## ఇసి మీద నమ్మకం లేకుంటే రాజీనామా చేయండి.. రాహుల్ గాంధీకి బిజెపి చురక

## త్వరలో ఎఐ వర్శిటీ ఏర్పాటు



ఈ యాప్సిస్ విస్తరణతో హైదరాబాద్ ప్రపంచ సాంకేతిక, ఇన్నోవేషన్ కేంద్రంగా ఉన్న స్థానం మరింత బలపడిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. విస్తరించిన ఈ యాప్సిస్ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను శనివారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఒరాకిల్, ఏఐ, కొత్త సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత మార్పుకు తోడ్పడుతూ ఈ యాప్సిస్‌హైదరాబాద్ వర్క్‌ఫోర్స్‌ను 500కి పైగా పెంచనుంది. సర్వీస్ ఆధారిత కంపెనీలను నడపడం తేలిక. కానీ ప్రొడక్ట్ ఆధారిత కంపెనీలు ఎక్కువ సవాళ్లు

మిగితా 2లో



## అత్యున్నత స్థాయికి భారత రక్షణ ఉత్పత్తులు: రాజ్‌నాథ్

న్యూఢిల్లీ: భారత వార్షిక రక్షణ ఉత్పత్తి సర్వకాల అత్యున్నత స్థాయికి చేరుకుందని, ఇది 2024-25లో రూ. 1,50,590 కోట్లని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం రూ. 1.27 లక్షల కోట్ల ఉత్పత్తి కన్నా ఈసారి 18 శాతం వృద్ధి నమోదయింది. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత రక్షణ ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరుకుందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. రక్షణమంత్రి 'సమిష్టి ప్రయత్నాలను' ప్రశంసించారు. రక్షణ ఉత్పత్తి శాఖ, రక్షణ ప్రభుత్వ రంగ విభాగాలు, ప్రైవేట్ పరిశ్రమలు సహా అన్ని రకాల వాటాదారులు సమిష్టిగా ఈ మైలు రాయిని సాధించారన్నారు. 'ఈ ఆరోహణ పథం భారత రక్షణ పరిశ్రమ బలపడుతున్నది అనడానికి స్పష్టమైన సూచిక' అని పేర్కొన్నారు.

## ఫోన్‌ట్యాపింగ్ చేయలేదని ప్రమాణం చేస్తారా

కెటిఆర్‌కు బండి సంజయ్ సవాల్



2లో

# ఎన్‌టిపిసి పెట్టుబడి రూ.80,000 కోట్లు

మరో 2000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు, నదులపై మరో 5 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ విద్యుత్ కేంద్రాలు కలిపి 13,800 మెగావాట్ల సంప్రదాయేతర విద్యుత్ కేంద్రాలను నెలకొల్పడానికి అవకాశముందని తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ నివేదిక సమర్పించింది. ఈ కేంద్రాలను సొంతంగా ఏర్పాటు చేస్తే ఏటా రూ.13 వేల కోట్ల ఆదాయం రానుందని, పీపీపీ పద్ధతిలో ఏటా రూ.431 కోట్లను రాయల్టీగా పొందవచ్చని అంచనా వేసింది.

రాష్ట్రంలోని 16 జలాశయాలు 1,675 చ.కి.మీల ప్రాంతంలో విస్తరించి ఉండగా.. చ.కి.మీటర్కు 40 మెగావాట్ల సామర్థ్యం చొప్పున 10 శాతం విస్తీర్ణంలో 6,700 మెగావాట్ల ఫ్లోటింగ్ సౌర విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పవచ్చు. ఒక మెగావాటికి రూ.5.5 కోట్లు చొప్పున 6,700 మెగావాట్లకు రూ.36,850 కోట్ల వ్యయం కానుంది. ఏటా 10వేల మిలియన్ యూనిట విద్యుత్ ఉత్పత్తి కానుండగా, రూ.3 వేల కోట్ల ఆదాయం రానుంది. జలాశయాలను అద్దెకు ఇచ్చినందుకు ప్రతి యూనిట్ 10 పైసలను రాయల్టీగా పొందినా ఏటా రూ.100 కోట్లను నీటిపారుదల శాఖ పొందవచ్చు. రాష్ట్రంలో 40 వేల కి.మీ సాగునీటి కాల్వలుండగా మరో 40 వేల కి.మీ కాల్వలు నిర్మాణంలో ఉన్నాయి. 8 వేల ఎకరాల్లోని కాల్వపై పీపీపీ పద్ధతిలో 2వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందుకు రూ.9వేల కోట్ల వ్యయం కానుండగా,ఏటా 3,100 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. యూనిట్ విద్యుత్‌ను రూ.2.5 చొప్పున విక్రయించినా కనీసం ఏడాదికి రూ.775 కోట్ల ఆదాయం వస్తుంది. ప్రైవేటు డెవలపర్ల నుంచి యూనిట్‌కు 10 పైసలను రాయల్టీగా పొందినా ఏటా రూ.31 కోట్లను నీటిపారుదల శాఖ అర్జించవచ్చు.ములుగు అడవుల్లో 3,960 మెగావాట్లు, నిర్మల్ అడవుల్లో 1,200 మెగావాట్లు, ఆసిఫాబాద్ జిల్లా అడవుల్లో 1,500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ విద్యుత్ కేంద్రాలను నెలకొల్పడానికి వీలుంది. అక్కడి జలాశయాలను ఆధారం చేసుకుని 5 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవచ్చు. మెగావాట్‌కి రూ.6.5 కోట్ల నుంచి రూ.7.5 కోట్ల చొప్పున రూ.35 వేల కోట్ల వ్యయం కానుంది. ఏటా 30,600 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కానుండగా, యూనిట్‌కి రూ.3 ధరతో ఏటా రూ.9,200 కోట్ల ఆదాయం రానుంది. యూనిటు 10 పైసలను ప్రైవేటు డెవలర్ల నుంచి రాయల్టీగా పొందినా ఏటా రూ.300 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం సమకూరనుంది.

హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ బహుళ ప్రయోజనాలుండేలా అధునాతనంగా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారంగా హిమాయత్‌సాగర్ గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్‌ఆర్‌పై గేట్ వే అఫ్ హైదరాబాద్ నిర్మించాలని ఆయన సూచించారు. ఓఆర్‌ఆర్‌కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్‌ను అభివృద్ధి చేసి మరోవైపు బాపూఘాట్ వైపు భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని అందుకు తగిన విధంగా డిజైన్లు రూపొందించాలని సిఎం అదేశించారు. శనివారం అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఓఆర్‌ఆర్‌కు ఒక వైపున ఉండే ఎకో థీమ్ పార్క్, మరో వైపు నిర్మించే ఐకానిక్ టవర్‌ను చేరుకునేందుకు ప్రయాణాలకు వీలుగా ఎలివేటెడ్ గేట్‌వేను నిర్మించి దాన్ని గేట్ వే అఫ్ హైదరాబాద్‌గా డిజైన్ చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అదేశించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ఏరియా ను వరల్డ్ క్లాస్ జోన్‌గా అందరిని ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు.హిమాయత్ సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్ నుంచి అత్తాపూర్ వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలని గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్‌లా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా గాంధీ సరోవర్‌కు చేరుకునేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ ప్రపంచంలోనే ఎత్తయిన టవర్‌గా నిర్మించాలని సిఎం సూచించారు. సాధ్యా సాధ్యాలు పరిశీలించాలని, అక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఎంత ఎత్తున నిర్మించాలన్న విషయమై ఒక అంచనాకు రావాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

తాగునీటితో పాటు వరద నీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఉండాలని, వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్ట్ నమూనాలు పరిశీలించాలని సిఎం రేవంత్ చెప్పారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ తాగునీటిని హైదరాబాద్ అవసరాల కోసం తీర్చేందుకు మరింత సమర్థంగా వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన సూచించారు. స్థలం వృథా కాకుండా మూసీ పరీవాహక ప్రాంతం ఇరువైపులా అండర్ గ్రౌండ్‌లో భారీగా వాటర్ స్టోరేజ్ సంప్‌ను నిర్మించడంతో పాటు దానికోసం సదుపాయాలను ఏర్పాటు చేయడం అక్కడి నుంచి వాటర్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని సిఎం రేవంత్ చెప్పారు. గాంధీ సరోవర్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే పనులకు వాటర్ ఫ్లో స్టడీస్ పక్కాగా చేసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు. రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను అదేశించారు.

# ముంచెత్తిన వాన

గ్రేటర్ హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. గ్రేటర్‌లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం సుమారు 45 నిమిషాలు దంచికొట్టింది. మెరుపుల శబ్ధాలకు నగర ప్రజలు కొంత ఆందోళన చెందారు. పండుగవేళ పగటిపూట ఎండ ఉండటంతో నగర ప్రజలు అధికంగా రోడ్లపైకి వచ్చారు. అయితే, రాత్రి 9.30 గంటల ప్రాంతంలో భారీ వర్షం కురువడంతో రోడ్లు జలాశయాలుగా మారాయి. వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద మోకాలు లోతు నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగర, శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమైంది.ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, తార్నాక, రామంతాపూర్, అబిడ్స్, చార్మినార్‌లో భారీ వర్షం పడింది. రోడ్లన్నీ జలమయం కావడంతో.. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయా యి. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. అబ్దుల్లాపూర్ మెట్‌లో అత్యధికంగా 13.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. శనివారం నుంచి 15వ తేదీ వరకూ.. భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మే రకు హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షం కారణంగా రోడ్లపై వా హనాలు కదల్లేకపోయాయి. ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. కాలనీలు అన్ని జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.గ్రేటర్ నగరవాసులు తమ ప్రయాణాన్ని వాతావరణానికి అనుగుణంగా ప్లాన్ చేసుకోవాలని వాతావరణ శాఖ సూచిస్తుంది. జీహెచ్‌ఎంసి, పోలీసులు, హైడ్రా విభాగాల అధికారులతో సహా.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించిం ది. అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుం టూ.. ప్రజల రక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తెలిపింది. వెంటనే ముందుజాగ్రత్త చర్యలు ప్రారంభించాలని అధికారులకు ప్రభు త్వం ఆదేశాలు జారీచేసింది. క్యుములోనింబస్ మేఘాలు, బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడన ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వాచ్చే వారం మొత్తం వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు క్యుములోనింబస్ మేఘాలతో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆదివారం రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్క భారీ వ ర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పే ర్కొంది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదులుగాలులు వీస్తాయని ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటుగా మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని 21 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.కాగా, 13న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీంతో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. 13, 14,15 తేదీలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. కాగా, రాష్ట్రంలో శనివారం రాత్రి 8 గంటల వరకు వనపర్తి జిల్లాలోని గోపాల్ పేటలో అత్యధికంగా 103.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రం గారెడ్డి జిల్లా హయాత్‌నగర్‌లో 75.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిలాల్లో లోటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెపుతున్నాయి.భాగ్యనగరాన్ని శనివారం రాత్రి కూడా భారీ వర్షం ముంచెత్తింది. ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన కారణంగా నగరం అస్తవ్యస్తమైంది. ముఖ్యంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. పెద్ద అంబర్‌పేట్ నుంచి ఎల్బీనగర్ మీదుగా నగరంలోకి వచ్చే మార్గాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు.శనివారం సాయంత్రం నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, వనస్థలిపురం, నాగోల్, ఉప్పల్, ఎల్బీనగర్, బీఎన్ రెడ్డి నగర్ వంటి శివారు ప్రాంతాల్లో అతి భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నాదర్‌గుల్‌లో 80 మి.మీ., హయత్‌నగర్‌లో 75 మి.మీ. చొప్పున వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు.ఈ భారీ వర్షానికి సైదాబాద్‌లోని రెడ్డి కాలనీ పూర్తిగా నీట మునిగింది. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో స్థానికులు బయటకు రాలేక తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. భాగ్యలత వద్ద కూడా రోడ్డుపై నీరు నిలవడంతో వాహనాలు నత్తనడకన కదిలాయి.

నగరంలోని సికింద్రాబాద్, తార్నాక, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, మియాపూర్, గచ్చిబౌలి, మెహిదీపట్నం, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కోఠి, అబిడ్స్ సహా దాదాపు అన్ని ప్రధాన ప్రాంతాల్లో వర్షం ప్రభావం చూపింది. రోడ్లన్నీ చెరువులను తలపించడంతో అనేక చోట్ల జనజీవనం స్తంభించింది. సమాచారం అందుకున్న అధికారులు, సహాయక చర్యలు చేపట్టి, వరద నీటిని తొలగించే పనుల్లో నిమగ్నమయ్యారు.

# అన్ని ప్రభుత్వ భవనాలకు సౌరకాంతులు

హైదరాబాద్: సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు.

గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకుని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని, అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు , ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు అందజేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం మరో తీపి కబురు చెప్పింది. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతోన్న తరుణంలో సోలార్ విద్యుత్ వైపు రేవంత్ సర్కార్ దృష్టి సారించింది. అన్ని జిల్లాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో 'ఇందిరా మహిళా శక్తి' పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం నాలుగు ఎకరాల ప్రభుత్వ భూములను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అందుకు సంబంధించి జీవో కూడా జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో నివేదిక ఇవ్వాలని ఇప్పటికే రెవెన్యూ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. ఒక్కో మెగావాట్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు దాదాపు రూ.3 కోట్లు అవసరం అవుతుండగా అందులో స్వయం సహాయక సంఘాలు 10 శాతం ఖర్చును భరించనుండగా 90 శాతం రుణం వివిధ బ్యాంకుల ద్వారా అందజేయనున్నారు. ప్రభుత్వ, దేవాదాయ, గిరిజన, నీటిపారుదల శాఖల ఆధీనంలోని భూములను ఈ ప్రాజెక్ట్ కోసం వినియోగించనున్నారు. సోలార్ ప్లాంట్ల నుంచి ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను ఆయా సంస్థలకు విక్రయించి ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్ కింద ఏడాదికి రూ.30 లక్షల ప్రాఫిట్ వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఢిల్లీలో కెటిఆర్..?



బిఆర్‌ఎస్ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంఎల్‌సిలపైన న్యాయపోరాటానికి ఆ పార్టీ సిద్ధమైంది. ఎంఎల్‌ఎల అనర్హత కేసుతో పాటు ఎంఎల్‌సిలపై కూడా అనర్హత వేటు వేసేందుకు బిఆర్‌ఎస్ ప్రయత్నాలు చేస్తుంది. అందులో భాగంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు న్యాయనిపుణులతో చర్చించేందుకు కెటిఆర్ తన లీగల్ సెల్ బృందంతో కలిసి ఢిల్లీకి వెళ్లినట్లు తెలిసింది. పార్టీ మారిన ఎంఎల్‌ఎల అనర్హత విషయంలో మూడు నెలలలోపు చర్యలు తీసుకోవాలని ఇటీవల సుప్రీంకోర్టు అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించిన నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎంఎల్‌సిలను కూడా అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ సుప్రీంకోర్టులో సోమవారం కెటిఆర్ స్వయంగా పిటిషన్ దాఖలు చేయనున్నట్లు సమాచారం. బిఆర్‌ఎస్ నుంచి గెలిచిన 8 మంది ఎంఎల్‌సిలు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, బస్వరాజు సారయ్య, బొగ్గారపు దయానంద్, దండె విఠల్, భానుప్రసాద్రావు, ఎంఎస్ ప్రభాకర్‌రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరిలో గవర్నర్ కోటాలో నామినేట్ అయిన బొగ్గారపు దయానంద్, బస్వరాజు సారయ్యను మినహాయిం చి మిగతా ఆరుగురిని అనర్హులుగా ప్రకటించాలని శాసనమండలి చైర్మన్‌కు బిఆర్‌ఎస్ గతంలో పిటిషన్లు ఇచ్చింది. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా బిఆర్‌ఎస్ నుంచి గెలిచినా 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత పార్టీకి దూరంగా ఉంటున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎంఎల్‌సి ఎంఎస్ ప్రభాకర్‌రావు, ఎంఎల్‌ఏ కోటాలో ఎన్నికై న ఎగ్గె మల్లేశం పదవీకాలం ఇప్పటికే పూర్తయింది. పట్నం మహేందర్‌రెడ్డి (రంగారెడ్డి), భానుప్రసాద్ (కరీంనగర్), కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి (మహబూబ్‌నగర్), దండె విఠల్ (ఆదిలాబాద్) పదవిలో కొనసాగుతున్నారు. వీరి పదవీకాలం 2028 జనవరిలో ముగుస్తుంది. వారిని అనర్హులుగా ప్రకటించాలని బిఆర్‌ఎస్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తోంది. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేరును కూడా పిటిషన్‌లో పేర్కొనే అంశంపై కెటిఆర్ న్యాయ నిపుణులతో చర్చించనున్నట్లు తెలిసింది.

# ఫోన్‌ట్యాపింగ్ చేయలేదని పమాణం చేస్తారా?: కెటిఆర్‌కు బండి సంజయ్ సవాల్

: దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ చేయలేదని ప్రమా ణం చేయగలరా? అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూటిగా ప్ర శ్నించారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లోని తన నివాసంలో తన కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, జర్నలిస్టులతో కలిసి శనివారం ఆయన రాఖీ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం మీడియా అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. 'రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి..పదేళ్ల అవినీతికి మేం రక్ష%ొ%మా దోపిడీకి మీరు రక్ష అంటూ కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ఒకరికొకరు అవినీతి, దోపిడీలకు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నాయి' మండిపడ్డారు. బిఆర్‌ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని తేలినా కెసిఆర్ కుటుంబంపై కాంగ్రెస్ చర్యలు తీసుకోకపోవడానికి ఆ రెం డు పార్టీల మధ్యనున్న 'రక్షా' బం ధమే కారణమని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను కేబినెట్‌లో చర్చించిన రేవంత్ రెడ్డి ప్ర భుత్వం విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్‌లో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించా రు. పెద్ద ఎత్తున వాటాలు ముట్టినందునే ఆ కమిషన్ నివేదిక గురించి కనీసం పెదవి కూడా విప్పడం లేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కెటిఆర్ ఇచ్చే లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు.రాజకీయంగా నేరుగా ఎదుర్కొనే దమ్ములేకనే చేసిన తప్పులు, పాపాల నుండి తప్పించుకునేందుకు లీగల్ నోటీసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని తమ వద్ద సమాచారముందని, ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. 'ఇదే విషయంపై ఏ గుడికైనా కుటుంబ సభ్యులతో కలిసి వస్తా..ఫోన్ ట్యాపింగ్ జరిగిందని దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తా%ొ%అదే సమయంలో నువ్వు కూడా నీ భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వచ్చి ఫోన్ ట్యాపింగ్ జరగలేదని వాళ్లందరితో కలిసి ప్రమాణం చేస్తావా?"అని కెటిఆర్‌కు సవాల్ విసిరారు. దమ్ముంటే తన సవాల్‌కు స్పందించాలని అన్నారు. బిఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు అన్నారు. 'కెటిఆర్ లీగల్ నోటీసులపై..నేను ఏం తప్పు చెప్పిన? సాక్షాత్తు మీ చెల్లెలు కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు కదా? ఆమెకు లీగల్ నోటీసులిస్తారా? రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో పెద్దాయన (కెసిఆర్) చెబితేనే ఫోన్‌ట్యాపింగ్ చేశారని చెప్పారు కదా? ఆ విషయం కోర్టు ముందు ఉంది' అన్నారు.బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలని కేంద మంత్రి సంజయ్ డిమాండ్ చేశారు. 'ఎందుకంటే ఆనాడు మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు సహా అందరి ఫోన్లను ట్యాప్ చేశారు. అయినా మీరు ఇంకా ఎట్లా బిఆర్‌ఎస్‌లో ఉంటున్నారో అర్థం కావడం లేదు' అని అన్నారు. 'కాళేశ్వరంపై ఎన్‌డిఎస్‌ఏ నివేదిక ఇచ్చింది.. విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కూడా నివేదిక ఇచ్చింది. దీనిపై కేబినెట్‌లో చర్చ జరిగింది. అయినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? మళ్లీ అసెంబ్లీ పేరుతో కాలయాపన ఎందుకు?' అని ప్రశ్నించారు. అదేవిధంగా'విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై కమిషన్ నివేదిక ఇచ్చింది. మరి దీనిపై కేబినెట్‌లో ఎందుకు చర్చించలేదు? దీనిపై ఎందుకు స్పందించడం లేదు? విద్యుత్ కొనుగోళ్ల అక్రమాల సొమ్ములో వా టా ముట్టింది కాబట్టి దీనిపై నోరు విప్పడం లేదా? ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ట్రంప్-పుతిన్ చర్చలను స్వాగతించిన భారత్

ప్రపంచ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఆగస్ట్ 15న అలస్కాలో ఈ భేటీ జరగనున్నట్లు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. గత కొంతకాలంగా ఉద్రిక్తంగా ఉన్న ఉక్రెయిన్ యుద్ధానికి ఈ సమావేశం ఒక ముగింపు పలుకుతుందని ప్రపంచ దేశాలు ఆశిస్తున్నాయి.గత మూడు రోజులుగా చోటుచేసుకున్న వేగవంతమైన పరిణామాల అనంతరం ఈ భేటీ ఖరారైంది. "ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమావేశం ఆగస్ట్ 15, శుక్రవారం నాడు అలస్కాలో జరుగుతుంది" అని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో వెల్లడించారు. ఈ సమావేశం భారత్‌కు కూడా ఎంతో కీలకం కానుంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాషింగ్టన్, భారత్‌పై విధించిన 25 శాతం అదనపు సుంకాల భవిష్యత్తు ఈ భేటీతో తేలే అవకాశం ఉంది.ఈ పరిణామాన్ని భారత్ మనస్ఫూర్తిగా స్వాగతించింది. అమెరికా, రష్యా మధ్య కుదిరిన ఈ అవగాహనను అభినందిస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. "ఈ సమావేశం ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికి, శాంతికి అవకాశాలు కల్పిస్తుందని ఆశిస్తున్నాం. ప్రధాని నరేంద్ర మోదీ అనేకసార్లు చెప్పినట్లుగా 'ఇది యుద్ధాల యుగం కాదు'" అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఈ శాంతి ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

శిఖరాగ్ర సమావేశానికి ముందు రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని నరేంద్ర మోదీతో శుక్రవారం సాయంత్రం ఫోన్‌లో మాట్లాడారు. ఉక్రెయిన్ అంశంపై అమెరికాతో జరిగిన చర్చల వివరాలను ఆయన మోదీకి వివరించారు. భారత్-రష్యా మధ్య ఉన్న ప్రత్యేక భాగస్వామ్యం దృష్ట్యా, అమెరికా అధ్యక్షుడి ప్రత్యేక దూత స్టీవెన్ విట్కాఫ్‌తో జరిగిన సమావేశంలోని కీలక అంశాలను పుతిన్ పంచుకున్నారని రష్యా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. పుతిన్ అందించిన వివరాలకు ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోదీ, వివాదానికి శాంతియుత పరిష్కారం కనుగొనాలన్నదే భారత్ స్థిరమైన వైఖరి అని పునరుద్ఘాటించారు. ఈ సమావేశానికి ట్రంప్ ప్రత్యేక దూత స్టీవెన్ విట్కాఫ్, పుతిన్‌తో మాస్కోలో జరిపిన చర్చలే పునాది వేశాయి. ఈ చర్చల అనంతరం ట్రంప్ మాట్లాడుతూ, పుతిన్‌తో సానుకూల చర్చలు జరిగాయని, శాంతి నెలకొనేందుకు మంచి అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఇరు దేశాల ప్రయోజనాల కోసం కొన్ని భూభాగాల మార్పిడి కూడా ఉండొచ్చు" అని ట్రంప్ వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది.

# త్వరలో ఎఐ వర్శిటీ ఏర్పాటు

ఎదుర్కొంటాయి. హైదరాబాద్ టెక్ హబ్‌గా పెరుగుతున్న గుర్తింపు ప్రశంసనీయం అని, సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ ఎగుమతుల్లో తె లంగాణను అగ్రస్థానంలో ఉంచేందుకు ప్రభు త్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంపెనీలు యూనికార్న్ స్థాయిని సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.గతంలో మూడు మాత్రమే ఉన్న యూనికార్న్‌లు ఇప్పుడు హైదరాబాద్‌లో 30-40 కి పెరిగాయని, 400 సీట్లు ఉన్న ఈ కొత్త కార్యాలయం సామర్థ్యం భవిష్యత్తులో 4-6 రెట్లు పెరిగి రాష్ట్రం, నగరానికి మరింత గుర్తింపును తెస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. యూకే ప్రధాన కేంద్రంగా ఉన్న ఈ గ్లోబల్ ఒరాకిల్ భాగస్వామి ఐటీ సేవల సంస్థ హైదరాబాద్‌లో ప్రస్తు తం ఉన్న 200 మంది సిబ్బందిని వచ్చే రెండు సం వత్సరాల్లో 500 మందికి పైగా పెంచాలని ప్రణాళికలు ప్రకటించింది. అత్యాధునిక 400 సీట్ల సామర్థ్యంతో కూడిన కొత్త సౌకర్యాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌లో జోడించడం ద్వారా హైదరాబాద్‌ను ఒరాకిల్ క్లౌడ్, ఈఆర్‌పి, ఏఐ, ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ సర్వీసులకు వ్యూహాత్మక కేంద్రంగా మరింత బలపరిచింది. ఈ కొత్త సెంటర్ ద్వారా ఒరాకిల్ క్లౌడ్/ఈఆర్‌పి కన్సల్టెంట్లు, ఏఐ/ఎంఎల్ ఇంజనీర్లు, సొల్యూషన్ ఆర్కిటెక్టులు, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ స్పెషలిస్టులు వం టి వందలాది అధిక నైపుణ్యాల ఉద్యోగాలు సృష్టించబడతాయి.

# సృష్టి కేసులో డాక్టర్ రవికుమార్ కీలక పాత్ర

సృష్టి ఫెర్టిలిటీ కేసులో వైసీపీ నాయకుడి సోదరుడు కీలకం గా ఉన్నట్లు తెలిసింది. సృష్టి కేసులో అరెస్ట్ అయిన ముగ్గురిలో ఒకరు డాక్టర్ వాసుపల్లి రవికుమార్. కేజీహెచ్‌లో అనస్థీషియాలజీ విభాగాధిపతిగా, డిప్యూటీ సూపరింటెండెంట్‌గా రవి కుమార్ పనిచేస్తున్నారు. వైసీపీ హయాంలో రవికుమార్ విశా ఖ కేజీహెచ్ నుంచి నుంచి బదిలీ అయ్యారు. తిరి గి కొద్ది రోజులకే డిప్యూటేషన్‌పై కేజీహెచ్‌కు వచ్చారు. 1988లో ఎంబీబీఎస్‌లో డాక్టర్ నమ్ర త, డాక్టర్ రవి ఇద్దరు ఒకే బ్యాచ్‌లో వైద్య విద్య పూర్తి చేశారు. శిశువిక్రయాల్లో 80 శాతం అరకు, పాడేరు, ఒడిస్సా వంటి ఏజెన్సీ ప్రాంతాల నుంచి తీసుకువచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఏజెన్సీలో నిరుపేద గర్భిణులను గుర్తించి శిశువులను విక్రయించేలా వారితో ముందస్తు ఒప్పందం చేసుకున్నట్లు గోపాలపురం పోలీసుల విచారణ లో వెల్లడైంది. ఏజెన్సీ ప్రాంతాల్లో శిశువులను ఎవరూ అమ్మారనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# ఇసి మీద నమ్మకం లేకుంటే రాజీనామా చేయండి.. రాహుల్ గాంధీకి బిజెపి చురక

న్యూఢిల్లీ: ఎన్నికల సంఘం(ఇసి) మీద నమ్మకం లేకుంటే తన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని బిజెపి నిలదీసింది. 'ఓట్ చోరీ' ఆరోపణలో ఆయన రాతపూర్వక ప్రకటనను సమర్పించడంలేదని కూడా ఆరోపించింది. ఎన్నికలపై నమ్మకం లేకపోతే తమ రాజ్యసభ సభ్యత్వానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా రాజీనామా చేయాలని బిజెపి జాతీయ ప్రతినిధి గౌరవ్ భాటియా కోరారు.

బిజెపి ప్రధానకార్యాలయంలో విలేకరుల సమావేశంలో భాటియా మాట్లాడుతూ 'మీరు(రాహుల్ గాంధీ) మీ డియా ముందు నిరాధార ఆరోపణలు చేస్తున్నా రు. రాజ్యాంగ సంస్థ అడిగినప్పుడు రుజువులు, రాతపూర్వక ప్రకటన ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు' అన్నారు. 'రాహుల్ గాంధీ, ఒకవేళ మీ కు ఎన్నికల సంఘంపై, సుప్రీంకోర్టు పరిశీలనల లో నమ్మక లేకుంటే ఒక పనిచేయండి. మొదట లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేయండి. ప్రి యాంక గాంధీ మీరు కూడా రాజీనామా చేయం డి. సోనియా గాంధీజీ మీరు కూడా నైతికత ఆ ధారంగా రాజీనామా చేయండి. ఎందుకంటే మీ రు అదే ఎన్నికల సంఘంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు' అని భాటియా అన్నారు. 'మీరు అత్యున్నత న్యాయస్థానం, హైకోర్టు, ప్రజల వద్దకు వెళ్లండి' అన్నారు. ఎన్నికల సంఘంపై నమ్మకం లేనందున కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా రాజీనామాచేయాలని డిమాండ్ చేశారు.

## ఆగస్టు 13 వ తేదీ లోపు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి వ్యవసాయ అధికారి జయభూషణ్.



సత్యమేవ జయతేమోమిన్‌పేట్ : ఈనెల ఆగస్టు 13వ తేదీ లోపు రైతు బీమా పథకం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జయశంకర్ తెలిపారు. కొత్త పట్టాదారు పాస్ బుక్ లు కలిగిన రైతులు ఆగస్టు 13వ తేదీ లోపు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి.. జూన్ 5వ తేదీ వరకు పట్టా పాస్ బుక్ వచ్చినవారు దరఖాస్తుకు అర్హులు.
అలాగే ఇంతకుముందే పట్టా పాస్ బుక్ ఉండి రైతు బీమా నమోదు చేసుకొని 18 నుండి 59 సంవత్సరాలలోపు వయసు గల పట్టాదారులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంతకుముందు సంవత్సరాల్లో రైతు బీమా నమోదు చేసుకున్న రైతులు ఎలాంటి దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదు.అలాగే ఇంతకుముందు సంవత్సరాలలో రైతు బీమా నమోదు చేసుకొని ఇప్పుడు మార్పులు చేర్పులు చేసుకోదలిచిన రైతులు ఆగస్టు 12 వ తేదీలోపు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనివ్యవసాయ విస్తరణ అధికారి జయశంకర్ అన్నారు.

## డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నకు కుటుంబ సమేతంగా వెళ్లి రాఖీ పండుగ శు భాకాంక్షలు తెలిపిన పడిగల రమా అశోక్..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.రాఖీ పండుగ సంసదర్భంగా కుటుంబ సమేతంగా వెళ్లి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మరియు డాక్టర్ సబిత మేడంగారులను కలిసి రాఖీ పండుగ జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పడగల్ అశోక్ మాట్లాడుతూ రాఖీ పండగ అనేది భారతీయ సమాజంలో గొప్ప సాంప్రదాయం అన్నా చెల్లెలికి మరియు ఒకరికి ఒకరు తోడుగా ఉ ండాలని కష్టసుఖాలలో తోడుగా నిలవాలని నీవు నాకు రక్ష నేను నీకు రక్ష అనే భావనతో జరుపుకునే గొప్ప పండుగ అన్నారు ఈ సందర్భంగా రాఖీతో రాబోయే కాలంలో స్థానిక సంస్థలలో మరియు రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ ఆనంద్ అన్న అఖండ విజయం సాధించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

### మోమిన్ పేట్ మండలంలో రక్షాబంధన్ ఘనంగా వేడుకలు.





సత్యమేవ జయతే మోమిన్ పెట్ అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ తోబుట్టిన అన్నా చెల్లెలు ప్రేమ ఎంతో గొప్పది. సోదరుడిని మించిన ధైర్యం ఉండదు, సోదరిని మించిన స్నేహితులు ఉండరు, ఒకరికొకరైే ఒకరిలో ఒకరు ఉండే బంధమే రక్త బంధం అంటారు. తోబుట్టువుల ప్రేమ అనురాగాలకి ప్రతీక ఒకరికొకరు అండగా నిలుస్తామని భరోసా పవిత్ర రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి అంటారు. తన అక్క తమ్ముడు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవిస్తూ తను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని తన చెల్లెలుకు ఎన్ని కష్టాలు వచ్చినా నేనున్నాను నీకు తోడు అనే భరోసా ఇచ్చేదే రక్షాబంధన్ అన్నారు. కానీ నేటి కాలంలో బంధాలు బంధుత్వాలు ప్రేమలు కనుమరుగవుతున్నాయి. బంధాలు అనుబంధాలు కంటే ఆస్తులనే పరమావధిగా భావిస్తూ కేసుల పేరుతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారెందరో ఉన్నారు. బంధాలకు, అనుబంధాలకు, విలువనిస్తే చాలు. ఆస్తులు అనేవి ఎక్కడికి పోవు విషయం అందరూ గ్రహిస్తారని ఆశిస్తూ అన్నాచెల్లెళ్లకు తమ్ముళ్లకు రక్షాబంధన్ శుభాకాంక్షలు.

### రక్షాబంధన్ అంటే సోదరి సోదరుల మధ్యఅనుబంధాన్ని పెంచేది. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హరీష్ కుమార్ రెడ్డి.



సత్యమేవ జయతే మోమిన్ పేట:రక్షాబంధన్ అంటే సోదరి సోదరుల మధ్య అను బంధాన్ని పెంచేది రక్షాబంధన్ అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హరీష్ కుమార్ రెడ్డిఅన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని హరీష్ కుమార్ రెడ్డి సోదరి అన్నదమ్ములకు రాఖీలను కట్టారు. శ్రావణమాసంలో రాఖీ పౌర్ణమి రోజున రక్షాబంధాన్ని జరుపుకోవడం, ఆనవాయితీగా వస్తుందన్నారు. రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి సోదరీమణులు వచ్చి అన్నా , తమ్ముళ్లకు, రాఖీలను కట్టి నేను నీకు రక్షగా ఉంటాను , కష్టసుఖాల్లో, కాపాడతానని మాట ఇస్తారు. ఈ రాఖీ పండుగ జరుపుకోవడం పూర్వకాల%శీ%, నుండి రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి,)ఆనవాయితీగా వస్తుందన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



ఆదిలాబాద్ జిల్లా ఆగస్టు 09 (సత్యమేవ జయతే న్యూస్)బజార్ హత్నూర్ మండలం వర్తమానూర్ గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు కుమ్రంభీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆదివాసి సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించారు ఆదివాసులను చైతన్య పరిచేందుకు ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఒక వేదిక కావాలన్నారు ఆదివాసుల అభివృద్ధి చెందాలని నిర్ణయించి ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవం గుర్తించడం జరిగిందన్నారు. వీటితోపాటు భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలపై అవగాహన కల్పించడానికి ఆదివాసి దినోత్సవం ఒక వేదిక కావాలన్నారు. అందుకోసమే ప్రతి గ్రామంలో ఆదివాసి దినోత్సవాన్ని ఈ రోజున జరుపుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అల్లం రాజు, కుర్మే లక్ష్మణ్ నరమ్మ,పరసా జలపతి, నాయకులు సురేష్, కొమరంభీం యూత్ వర్తమన్నూర్ అధ్యక్షుడు నారాయణ, వైస్ ప్రెసిడెంట్ పర్చాకి శంకర్ ఇంచార్జ్ ఉర్వేత సోము %ఽ% పరసా ప్రవీణ్ పటేల్ మాడవి గంగా సాగర్ దేవారి కొడప గణపతి మహాజన్ సిడాం ప్రభాకర్ యూత్ సభ్యులు ఉర్వేత కాశీనాథ్ గోడం వినోద్ పసర రమేష్ పంద్రం గంగా సాగర్ ఆర్కా శివాజీ పర్చాకి గణేష్ మాడవి భూమేష్ పరసా కిరణ్ కొడప భీమ్ సాగర్ మాడవి సుదర్శన్ పంద్రం చిన్ను.

## ఘనంగా శ్రీ విశ్వానంద మహారాజ్44 వ జన్మదిన వేడుకలు

సత్యమేవ జయతే మోమిన్ పేట్: న్యాల్పల్ మండల%శీ%లోని న్యా%శీ% త బాద్. లోని శ్రీ విశ్వానందగిరి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విశ్వనాథ్ మహారాజ్44 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వా నందగిరి మహారాజ్ గత 30 సంవత్సరాలు గా ఆధ్యాత్మిక మార్గంలో ఆయన వద్దకు వచ్చే భక్తుల సమస్య లను తెల్సు కొని,వాటికి పరిష్కార మార్గాలను చూపిస్తూ, భక్తుల హృదయాలలో చిరస్థాయిగా ఉండే విధంగా నిలిచిన మహా రాజ్. ఈ కార్యక్రమంలో మోమిన్ పేట మండలం కు చెందిన అరిగేఉదయ భాస్కరరావు, రవీందర్ రెడ్డి, బూరుగుపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి లు, గత కొన్ని సంవత్సరాల నుండి శ్రీ విశ్వనాథ్ మహారాజ్ మార్గాన్ని అనుసరిస్తూ తమ జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు. మహారాజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొ నీ, తమ అనుభవాలను, తెలుపుతూ నేటి సమాజంలో ప్రతి మనిషి తన జీవితం లో ఆధ్యాత్మిక చింతన అలవాటు ఉండాలన్నారు. సంపాదించుకోవాలన్న అవసరం ప్రతి వ్యక్తి పైన ఉందన్నారు.ఆశ్రమ సేవకులు ప్రవంత్, మరియు, భవాని లు ఉన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్

### రూ.76 లక్షల విలువైన సి ఎం ఆర్ ఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి..సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..



లి పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో ఈరోజు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పరిగి శాసన సభ్యులు %ఽ% డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు, నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన మొత్తం 205 మంది లబ్ధిదారులకు, రూ.76,00,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని,ప్రజలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా, ప్రభుత్వం ఎప్పుడూ వారి పక్కనే ఉంటుందని,అనారోగ్యం బారిన పడి ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటున్న పేదలు అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశ్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి గారికి,సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు..

## 5 నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి....

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లాప్రజల క్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, వారి అవసరాలను గుర్తించి వాటిని తీర్చడంలో ముందుండే నాయకుడు,పరిగి ఎమ్మెల్యే %ఽ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు స్థానిక నాయకులు, అధికారులు,ఆర్టీసీ సిబ్బందితో కలిసి పరిగి బస్టాండులో ఐదు కొత్త ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.లి
రూట్ వివరాలు:
పరిగి %-% హైదరాబాద్ రూట్: 3 నూతన ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభించారు.
పరిగి %-% మహబూబ్ నగర్ రూట్: 2 నూతన పల్లెవెలుగు (ఆర్డినరీ) బస్సులు ప్రారంభించారు.లి
ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్ మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తుందని,ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం, సుఖమయమని అన్నారు.కొత్త బస్సుల ప్రారంభం ద్వారా ప్రయాణ సౌకర్యం పెరిగి, విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామీణ ప్రజలకు రోజువారీ మరింత సులభం అవుతుందని తెలిపారు.ప్రజలందరూ ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని కోరారు.



### వికారాబాద్ జిల్లా ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని శనివారం పార్టీ మహిళా నేతలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు తెలంగాణా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ నివాసానికి చేరుకొని ఆయనకు రాఖీలు కట్టారు. తెలంగాణా రాష్ట్ర మంత్రి సీతక్క స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు రాఖీ కట్టడం జరిగింది, అనంతరం. అందరు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది.

## సుల్తాన్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.పరిగి మండలం సుల్తాన్పూర్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిగి ఎమ్మెల్యే %ఽ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు,గ్రామస్తులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతి,నాణ్యతపై సమగ్రంగా ఆరా తీసి,లబ్ధిదారులు త్వరితగతిన తమ గృహాల్లోకి చేరుకునేలా పనులను వేగవంతం చేయాలని సూచించారు...

## రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి రాఖీ కట్టిన సోదరీమణులు...





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లాశనివారం ఉదయం బంజారాహిల్స్ మంత్రుల నివాసంలోని స్పీకర్ ప్రసాద్ గారి అధికార నివాసానికి విచ్చేసిన అక్కలు శ్రీమతి ఉదయరాణి, శ్రీమతి శోభ, శ్రీమతి రేణుక మరియు చెల్లెలు శ్రీమతి వీణారాణి, శ్రీమతి ప్రియదర్శిని లు తమ సోదరుడు ప్రసాద్ గారికి రాఖీలు కట్టి మిఠాయి తినిపించారు. ఈసందర్భంగా తన సోదరీమణులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన సభాపతి ప్రసాద్ కుమార్ గారు. అక్కా-తమ్ముడు, అన్నా-చెల్లెలు అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ. అనుబంధాలకు ప్రతీక అయిన రాఖీ పండుగ సందర్భంగా ఆడబిడ్డలు అందరికీ స్పీకర్ ప్రసాద్ కుమార్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## సైదాపూర్‌లో పోలీస్ పహారా మధ్య యూరియా పంపిణీ

సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని వెన్కేపల్లి- సైదాపూర్ సహకార సంఘం వద్ద యూరియా కోసం రైతులు క్యూ కట్టారు. చెప్పులను లైనులో ఉంచి తమ వంతు కోసం ఎదురుచూస్తున్నారు. శక్రవారం రాత్రి సహకారం సంఘానికి 250 బస్తాల యూరియా వచ్చింది. దీంతో శనివారం ఉదయం పలు గ్రామాల రైతులు సొసైటీ వద్దకు చేరుకుని తమ చెప్పులను క్యూ లైన్‌లో పెట్టారు. పెద్ద సంఖ్యలో రైతులు తరలిరావడంతో పోలీస్ పహార నడుమ యూరియా అందించారు. ఒక్కొక్కరికి 2 బస్తాల చొప్పున సహకార సంఘం సిబ్బంది పంపిణీ చేశారు.

అయితే కేవలం రెండు యూరియా ఇవ్వడంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమందికి మాత్రమే యూరియా దొరకగా మిగతా రైతులు ఉత్తచేతులతో వెనుదిరిగారు. యూరియా కొరత వల్ల ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం వెంటనే డిమాండుకు సరిపడా సరఫరా చేయాలని కోరుతున్నారు. గతంలో యూరియా కొరత లేకండా ఉండేదని ఇప్పుడు కష్టాలు పడాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

- రైతులకు సరిపడా ఎరువులను అందించాలి..

రైతులకు సరిపడా ఎరువులను అందించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య డిమాండ్ చేశారు. రైతులకు ఎరువులను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు కాళేశ్వరం ద్వారా సాగునీరు అందిచడంతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించారన్నారు. ఒక వైపు ఎరువుల కొరత లేదని అధికారులు చెబుతుంటే రైతులకు మాత్రం సరిపడా అందడం లేదని చెప్పారు. అధికారులు ఎరువుల పంపిణీ కేంద్రాలకు వస్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయాని చెప్పారు. రైతులకు ఎరువులు సకాలంలో అందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చెప్పాడుతామన్నారు. రైతులకు అండగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో నాయకులు మునిపాలా శ్రీనివాస్, చాడ ఆదిరెడ్డి, హరీష్ రావు, నరేష్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలి..

### - ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

### - వారం రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాల వివరాలను పంపాలని ఆదేశాలు




సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహించాలనే లక్ష్యంతో జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలపై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సంబంధిత అధికారులను ఆదేశించారు. సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుపై శనివారం జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కోయ శ్రీహర్ష, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగం, ఉత్పత్తి పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర క్యాబినెట్ విధానపరమైన నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల పై పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ ప్యానల్స్ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల వివరాలు, వాటి పై సోలార్ ప్యానల్స్ఏర్పాటుకు ప్రతిపాదనలను వారం రోజులలో పంపాలని కలెక్టర్‌కు సూచించారు. ఆర్వోఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గిరిజనులకు పంపిణీ చేసిన 6 లక్షల 17 వేల ఎకరాల్లో సోలార్ పంప్ సెట్లు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. సోలార్ విద్యుత్ ప్యానల్స్ఏర్పాటుపై యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. వీసీలో కలెక్టర్‌తో పాటు ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి ఎస్ఈ గంగాధర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ మండలంలో రక్షాబంధన్ ఘనంగా వేడుకలు.





సత్యమేవ జయతే వికారాబాద్ లో రక్షాబంధన్ ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ తోబుట్టిన అన్నా చెల్లెలు ప్రేమ ఎంతో గొప్పది. సోదరుడిని మించిన ధైర్యం ఉండదు, సోదరిని మించిన స్నేహితులు ఉండరు, ఒకరికొకరై ఒకరిలో ఒకరు ఉండే బంధమే రక్ష బంధం అంటారు. తోబుట్టువుల ప్రేమ అనురాగాలకి ప్రతీక ఒకరికొకరు అండగా నిలుస్తామని భరోసా పవిత్ర రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి అంటారు. తన అక్క తమ్ముడు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవిస్తూ తను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని తన చెల్లెలుకు ఎన్ని కష్టాలు వచ్చినా నేనున్నాను నీకు తోడు అనే భరోసా ఇచ్చేదే రక్షాబంధన్ అన్నారు. కానీ నేటి కాలంలో బంధాలు బంధుత్వాలు ప్రేమలు కనుమరుగవుతున్నాయి. బంధాలు అనుబంధాల కంటే ఆస్తులనే పరమావధిగా భావిస్తూ కేసుల పేరుతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారెందరో ఉన్నారు. బంధాలకు, అనుబంధాలకు, విలువనిస్తే చాలు. ఆస్తులు అనేవి ఎక్కడికి పోవూ విషయం అందరూ గ్రహిస్తారని ఆశిస్తూ అన్నాచెల్లెళ్లకు తమ్ముళ్లకు రక్షాబంధన్ శుభాకాంక్షలు.



## వికారాబాద్ జిల్లా లో రాఖీ పండుగ శుభాకాంక్షలు. తెలిపిన. అన్న చెల్లమ్మ అనుబంధం...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా సోదర%-%సోదరీమణుల అనుబంధానికి ప్రతీకైన రాఖీ పండుగ సందర్భంగా వికారాబాద్ జిల్లా లో రాఖి పండుగ ఘన%శీ%గా జరుపుకున్నారు

ఈ సందర్భంగా తనకు రాఖీ కట్టిన సోదరీమణులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.. రాఖీ పండుగ అనేది అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే ప్రేమ, మమత, అనుబంధానికి ప్రతీక. ఈ రోజు నాకు రాఖీ కట్టిన సోదరీమణులందరికీ నా హృదయపూర్వక రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు. మీ అందరి ప్రేమాభిమానాలు నాకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయి. మీ సుఖసంతోషాల కోసం నేను ఎల్లప్పుడూ ఉండాలి. బహుమతులు అందజేశారు.

## జగ్గారెడ్డి పేదల మనిషి విమర్శిస్తే ఖబర్దార్

### - కందుకూరి అనూష కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు




సత్యమేవ జయతే - సంగారెడ్డిసంగారెడ్డి - టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలును కందుకూరి అనూష కృష్ణ తీవ్రంగా స్పందించారు. జగ్గారెడ్డి అట్టడుగు స్థాయి నుండి ఎదిగి, ప్రజల్లోనే కలిసిమెలిసి జీవించి, మూడుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించిన పేదల మనిషి అని అన్నారు. పేదల సమస్యలు వింటూ, ఎల్లప్పుడూ వారితో ఉండే నాయకుడి మీద విమర్శలు చేయడం ఏంటని అనూష కృష్ణ మండిపడ్డారు. "ప్యాకేజీ ఇచ్చి బి ఫామ్ తెచ్చుకొని ఎంపీగా పనిచేసిన నువ్వు సంగారెడ్డి నియోజకవర్గానికి ఏ అభివృద్ధి చేశావు చెప్పాలి. ప్రజల్లో నుంచి వచ్చిన మా నేత జగ్గారెడ్డిని విమర్శించే స్థాయి నీకుందా?" అని అనూష కృష్ణ ప్రశ్నించారు. జగ్గారెడ్డి పై ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ చేస్తే "ఖబర్దార్" అని కందుకూరి అనూష కృష్ణ ఘాటుగా హెచ్చరించారు.

## రక్షాబంధన్ ఘనంగా వేడుకలు.



సత్యమేవ జయతే- సంగారెడ్డి జిల్లా. న్యాల్కల్ మండల వ్యాప్తంగా రక్షాబంధన్ ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ తోబుట్టిన అన్నా చెల్లెలు ప్రేమ ఎంతో గొప్పది. సోదరుడిని మించిన ధైర్యం ఉండదు, సోదరిని మించిన స్నేహితులు ఉ ండరు, ఒకరికొకరై ఒకరిలో ఒకరు ఉండే బంధమే రక్ష బంధం అంటారు. తోబుట్టువుల ప్రేమ అనురాగాలకి ప్రతీక ఒకరికొకరు అండగా నిలుస్తామని భరోసా పవిత్ర రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి అంటారు. తన అక్క తమ్ముడు చెల్లెలు అన్న నూరేళ్లు సుఖసంతోషాలతో జీవిస్తూ తను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని తన చెల్లెలుకు ఎన్ని కష్టాలు వచ్చినా నేనున్నాను నీకు తోడు అనే భరోసా ఇచ్చేదే రక్షాబంధన్ అన్నారు. కానీ నేటి కాలంలో బంధాలు బంధుత్వాలు ప్రేమలు కనుమరుగవుతున్నాయి. బంధాలు అనుబంధాల కంటే ఆస్తులనే పరమావధిగా భావిస్తూ కేసుల పేరుతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారెందరో ఉన్నారు. బంధాలకు, అనుబంధాలకు, విలువనిస్తే చాలు. ఆస్తులు అనేవి ఎక్కడికి పోవూ విషయం అందరూ గ్రహిస్తారని ఆశిస్తూ అన్నాచెల్లెళ్లకు తమ్ముళ్లకు రక్షాబంధన్ శుభాకాంక్షలు.

## హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం.. ఈదురుగాలులు

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. బలమైన ఈదురుగాలులు కూడా వీచాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ ఈదురుగాలులకు వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, వనస్థలిపురం, ఎల్‌బీనగర్, చాంద్రాయణగుట్ట, బాలాపూర్, బీఎన్ రెడ్డి నగర్ ఏరియాల్లో వాన దంచికొట్టింది. ఇప్పటికే ట్రాఫిక్ జామ్ కావడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు.. ఈ భారీ వర్షం మరింత కష్టాన్ని తెచ్చిపెట్టింది. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో.. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాబోయే రెండు గంటల్లో వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, నిజామాబాద్, గద్వాల్, వనపర్తి, నారాయణపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది

## బీ అలర్ట్.. రేపు హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు..

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ప్రముఖ టాలీవుడ్ నటుడు జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ఆదివారం హైదరాబాద్ నగరంలో జరగనుంది. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు యూసుఫ్‌గూడ బెటాలియన్ పోలీసు లైన్స్ వేదిక కానుంది. ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ వేడుక జరగనుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు ఆ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

- ట్రాఫిక్ ఆంక్షలు ఇలా..

-జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి స్టేడియం వైపు వచ్చే వాహనాలను కృష్ణా నగర్ జంక్షన్ వద్ద మళ్లించి, శ్రీనగర్ కాలనీ, పంజాగుట్ట వైపునకు మళ్లించనున్నారు.

-మైత్రివనం జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు, మాదాపూర్ వైపు వెళ్లే వాహనాలను యూసుఫ్‌గూడ బస్తీ నుంచి ఆర్బీఐ క్వార్టర్స్, కృష్ణా నగర్ జంక్షన్ వైపు మళ్లించనున్నారు.

-మైత్రివనం జంక్షన్ నుంచి బోరబండ బస్టాప్ వైపు వెళ్లే వాహనాలను సవేర ఫంక్షన్ హాల్ మీదుగా కృష్ణకాంత్ పార్క్, జీటీఎస్ టెంపుల్, కల్యాణ్ నగర్, మోతీ నగర్ మీదుగా బోరబండకు మళ్లించనున్నారు.

-బోరబండ బస్టాప్ నుంచి మైత్రివనం జంక్షన్ వైపు వచ్చే వాహనాలను ప్రైమ్ గార్డెన్ వద్ద మళ్లించి, మిడ్ ల్యాండ్ బేకరీ, జీటీఎస్ కాలనీ, కల్యాణ్ నగర్ జంక్షన్, ఉమేశ్ చంద్ర విగ్రహం యూటర్న్, ఐసీఐసీఐ యూటర్న్ మీదుగా మైత్రివనం జంక్షన్‌కు మళ్లించనున్నారు.

## కుత్బుల్లాపూర్ లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు..







కుత్బుల్లాపూర్,ఆగస్టు 9, (సత్యమేవ జయతే):- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. తోబుట్టువుల ప్రేమ అనురాగాలకు ప్రతీక, కష్ట-సుఖాల్లో ఒకరికి ఒకరు తోడు నీడగా నిలిచే అన్నా చెల్లెళ్ళు అక్క తమ్ముళ్ల అనుబంధానికి నిదర్శనమే ఈ రాఖీ పండుగ. సోదరుడిని మించిన ధైర్యం ఉండదు, సోదరిని మించిన స్నేహితులు ఉండరు అనడానికి నిదర్శనమే ఈ రక్షా బంధన్. కాబట్టి ఈ రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని "నాకు నువ్వు రక్షా - నీకు నేను రక్షా...మనిద్దరం ఈ దేశానికి రక్షా" అంటూ ఒకరికొకరు రాఖీలు కట్టుకుంటూ స్వీట్లు పంచుకొనీ బహుమతులను బహుకరించుకున్నారు. తోబుట్టువులైన అక్క తమ్ముళ్లు అన్నా చెల్లెళ్లు... అష్ట ఐశ్వర్యాలతో,ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరి సంపదలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ, ఒకరినొకరు దీవిస్తూ వారి ప్రేమానురాగాలను పంచుకొని రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సత్యమేవ జయతే

ఆదివారం10 ఆగస్టు 2025

## రామగుండం బల్దియాలో ప్రక్షాళన జరిగేనా..?.. ఇకనైనా రాజకీయ జోక్యం తగ్గేనా?

**- తాజా చర్యలతో బల్దియాపై అందరి దృష్టి**

**- అదనపు కలెక్టర్ చర్యలపై నగర ప్రజల హర్షం**

సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రక్షాళన జరగనుందా..? తాజా పరిణామాలు అన్ని విభాగాలను గాడిలో పెట్టడానికేనా..? అన్న ప్రచారం వినబడుతోంది. కార్పొరేషన్లో ప్రధానంగా పారిశుధ్య విభాగం, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగంలోనే గత ఏడాదిన్నర కాలంగా అనేకానేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిన్నటికి నిన్న ఒకే రోజు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హనుమంత రావు నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ ను సీడీఎంఏకు సరెండర్ చేస్తూ ఇన్చార్జి కమిషనర్ ప్రకటించారు.

దీనితో ప్రక్షాళన దిశగా చర్యలకు సిద్ధమవుతున్నారా అన్న చర్చకు దారి తీసింది. మిగతా విభాగాల అధికారుల్లో ఒకింత ఆందోళన రేకెత్తిస్తుంది. పారిశుధ్య విభాగంలో ఇదివరకు ముగ్గురు శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉండగా, వీరిలో తాజాగా కుమారస్వామి మంచిర్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. మిగతా ఇద్దరిలో కిరణ్ ను ప్రభుత్వంకు సరెండర్ చేయగా, ప్రస్తుతం నాగభూషణం విధుల్లో ఉన్నారు. కాగా, పెద్దపల్లి నుంచి డిప్యూటేషన్ పై రామగుండం నగర పాలక సంస్థకు వచ్చి జనన, ధ్రువీకరణ పత్రాల జారీ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంపత్ కు తాజాగా శానిటరీ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి కల్పించి రామగుండం కార్పొరేషన్ కే కేటాయించారు. దీనితో ప్రస్తుతం ఇద్దరు శానిటరీ ఇన్స్పెక్టర్లు అందుబాటులో కొనసాగే పరిస్థితి ఉంది. ఇదిలా ఉండగా ఔట్ సోర్సింగ్ సిబ్బంది విషయంలో కూడా ప్రక్షాళన దిశగా అధికారులు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిసింది. నగర పాలక సంస్థలో ఎంతమంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది పని చేస్తున్నారు.

వీరి జీత భత్యాల భారం బల్దియాపై ఎంతగా ప్రభావం చూపుతుంది..? ఎవరెవరు ఎక్కడ విధుల్లో ఉంటున్నారన్న దానిపై ఆరా తీస్తున్నట్లు తెలిసింది. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధుల మితిమీరిన జోక్యంతోనే అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఓ ముఖ్య నాయకుడి అండదండలు ఉన్నాయన్న ధీమాతోనే ఇంతకాలం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారిపై సరెండర్ వేటు వేయడంతో మిగతా అధికారులు అప్రమత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇంకా ఏఏ విభాగాల్లో ఎవరెవరు రాజకీయ నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉన్నారన్న విషయంలో ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఐతే తాజా పరిణామాల నేపథ్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చర్యలను హర్షిస్తూ మిగతా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలపై కూడా దృష్టి సారించాలంటూ పలువురు నెటిజన్లు. మాజీ కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు శనివారం సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. కాగా, ముఖ్య విభాగాల అధికారులతో సోమవారం అదనపు కలెక్టర్, కమిషనర్ ప్రత్యేకంగా సమావేశం కానుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

## సంస్కృతి పరిరక్షణ దినోత్సవంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సంస్కృతి పరిరక్షణ దినోత్సవంగా జరుపుకోవాలని సామాజిక సమరసత తెలంగాణ కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో కొమరం భీం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివాసులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఆదివాసి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ సభలో ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఆదివాసులు చేసిన పోరాటాల ఫలితంగా ఆగస్టు 9వ తేదీని ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో జీఓ నంబర్ 3 పునరుద్ధరణ చేసి గ్రామ పంచాయతీలో పీసా చట్టం అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి, ఐటీడీఏ నుండి వచ్చే పథకాల గురించి ఆదివాసీలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే పోడు భూముల్లో ప్రభుత్వ బోర్లు వేయాలని కోరారు. ప్రతి ఆదివాసి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా పలువురి గ్రామ పెద్దలకు, ఆదివాసి పూజారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర జైపాల్, జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్, ఆదివాసి నాయకులు తెల్లం నరసింహరావు, యదలపల్లి వీరభద్రం, మాజీ వైస్ ఎంపీపీ కొడం సీతాకుమారి, యదలపల్లి కళశ్రీ, తాటి రోహిణి, బచ్చల రేణుక, గ్రామ పెద్దలు, యువత, ఉద్యోగస్తులు, మహిళలు, గిరిజన పూజారులు పాల్గొన్నారు.

### 'ఆదివాసీల హక్కుల సాధనకై ఐక్య పోరాటాలు'



సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మిదేవిపల్లి మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీమ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. కాకతీయులపై సమ్మక్క, సారలమ్మల వీరోచిత తిరుగుబాటు, ఆంగ్లేయులపై బిర్సా ముండా ఉద్యమాలను ఆదర్శంగా తీసుకుని ఆదివాసీల హక్కుల సాధనకై ఐక్యపోరాట కార్యాచరణ చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పోడియం బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణె%శీ% శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తాటి.పద్మ, నాగమణి, అనిత, శోభారాణి, కుమారి, రాములమ్మ, ఏఈడబ్ల్యూసీఏ నాయకులు తెల్లం వెంకటేశ్వర్లు, జేజే రాంబాబు, పెండకట్ల కృష్ణయ్య, పోలెబోయిన వెంకటేశ్వర్లు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు పూణె%శీ% నర్సయ్య, చుంచు జగన్, తాటి తిరుమల్, తాటి అశోక్, కుంజ హైమవతి, ఆర్టీసీ ఆదివాసీ ఉద్యోగులు సూరిబాబు, సారయ్య, చింత రాములు, శ్రీనివాస్, కొమరం భీమ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు సాగు నీరందించడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే వేముల వీరేశం

సత్యమేవ జయతే - నల్గొండ

నల్గొండ : రైతులకు సాగు నీరందించడమే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం మండలంలోని అయిటిపాముల రిజర్వాయర్ డీ49 నుండి నకిరేకల్, కేతేపల్లి మండలాల్లోని చెరువులను నింపేందుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూర్ మండలాల్లోని వ్యవసాయరంగానికి నీరందించేందుకు రిజర్వాయర్ నుండి 200 క్యూ సెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అందులో భాగంగా లిఫ్ట్ పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు చెప్పారు.

రైతులు అధికారులకు సహకరించి సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అనంతరం ఈదులూరులో కంఠమహేశ్వరస్వామి పండుగలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, నీటిపారుదల ఇరిగేషన్ డీఈ భూషణాచారి, ఏఈలు పాండు, చందన, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మా, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ సర్పంచ్ బెజవాడ సైదులు, చౌగోని సాయిలు, అయితగోని నారాయణ, గాదగోని కొండయ్య, ఎడ్ల పెదరాములు. నంద్యాల వెంకట్ రెడ్డి, చౌగోని రవి, మర్రి రాజు, ముక్కాముల శేఖర్ పాల్గొన్నారు.

# మన్యం సమస్యలపై మౌనం

## - 18 నెలలుగా మూగబోయిన 'ఐటీడీఏ పాలక మండలి'

**- మూడు నెలలకొకసారి నిర్వహించాల్సిన సమావేశం.. పట్టించుకునే వారే కరువు!**

**- 'గిరిజనుల గోస' పట్టని ప్రజాప్రతినిధులు**



సత్యమేవ జయతే - భద్రాచలంభద్రాచలం : భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గిరిజనుల సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చించాల్సిన 'ఐటీడీఏ పాలకమండలి' 18 నెలలుగా మూగబోయింది. ప్రతి మూడు నెలలకొకసారి సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉండగా.. ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. చివరిసారిగా 2024 ఫిబ్రవరి 17న ఐటీడీఏ పాలక మండలి సమావేశం నిర్వహించారు.. అప్పటినుంచి ఇప్పటివరకు ఎటువంటి కదలిక లేదు. మినీ కలెక్టరేట్‌గా ఉండే ఐటీడీఏలో గిరిజనులకు విద్య, సాగు, తాగునీరు, వైద్యం, రోడ్లు, వ్యవసాయంపై నిత్యం ఎదురయ్యే సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాలు పాలక మండలి సమావేశాల్లో చర్చించి తీర్మానాలు చేసి ఆ సమస్యలను పరిష్కారమయ్యేలా ఐటీడీఏ పర్యవేక్షించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఐటీడీఏ పాలక మండలి సమావేశం ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించాల్సి ఉన్నా అధికార యంత్రాంగం కూడా తమకు పట్టనట్లు అలసత్వం ప్రదర్శిస్తున్నది.

- గిరిజనులను పట్టించుకునే వారెక్కడ..?

భద్రాచలం ఐటీడీఏ నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉంది. కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న ఐటీడీఏలో ప్రధానంగా వ్యవసాయం, విద్య, వైద్యం, తాగునీటి సమస్యలకు పరిష్కారం చూపాల్సి ఉంది. ఇంకా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాల్సి ఉంది. ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఇక్కడ నివసించే గిరిజనులకు పెద్దపీట వేయాల్సిన ఐటీడీఏ ఏం చేస్తుందో ప్రజలకు అర్థం కాని పరిస్థితి. పాలకమండలి సమావేశం నిర్వహిస్తే మంత్రులు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు గిరిజనుల తరఫున స్థానిక సమస్యలను ఐటీడీఏ దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించేందుకు తీర్మానం చేస్తేనే అవి కార్యరూపం దాలుస్తాయి. నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగానైనా పాలకమండలి సమావేశంపై అధికారులు స్పందించాలని గిరిజనులు కోరుతున్నారు.

# సాగునీరు లేక ఎండుతున్న వరి పైర్లు

సత్యమేవ జయతే - నల్గొండ

నల్గొండ : గత కొన్ని రోజులుగా ఎండలు పెరుగడంతో సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల రైతులకు నీటి కష్టాలు మొదలయ్యాయి. కాళేశ్వరం నీళ్లు వస్తాయనే ఆశతో ఎస్సారెస్పీ కాల్వల కింద వేల ఎకరాల్లో వరి నాట్లు వేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం జలాలను విడుదల చేయకపోవడం ఒకవైపు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో బోర్లు, బావులు ఇంకిపోతుండడంతో సాగు నీరందక వరి పైర్లు ఎండిపోతున్నాయి. పెన్‌పహాడ్ మండలం చిన్న సీతారం తండా, గాజుల మల్కాపురం, చెట్ల ముకుందాపురం, పెద్ద సీతారాంతండా, గుడెపుకుంట, నూర్జవన్‌పేట తండా, తదితర గ్రామాల్లో రైతులు అరిగోస పడుతున్నారు. పొలాలను, నారుమడులను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళ సైతం వ్యవసాయ పొలాల వద్ద పడుకుని ఉన్న కాస్త నీటిని సర్దుబాటు చేసుకుంటున్నారు. దానికి తోడు కరెంట్ సరఫరాలో పదే పదే ట్రిప్ అవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎస్సారెస్పీ కాల్వల ద్వారా కాళేశ్వరం జలాలను మండలంలోని పలు గ్రామాలకు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా రైతులు గుర్తు చేసుకుంటూ నిట్టూరుస్తున్నారు.

- ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించాలి : రైతు గడ్డం రామకృష్ణ, చెట్లముకుందాపురం



కాళేశ్వరం జలాలు వస్తాయనే ఆశతో 5 ఎకరాల్లో వరి నారు పోశా. బావిలో నీరు పూర్తిగా అడుగంటిపోవడంతో కనీసం నారుమడి కూడా పారడం లేదు. నారు ముదరడంతో పాటు నేలంతా నెర్రెలుబారింది. బావిలో కొద్దో గొప్పో ఊట వస్తే మోటారు పెట్టిన కొద్దిసేపటికే అయిపోతున్నది. ఇప్పుడు నీళ్లు లేక పంట ఎండిపోతే అప్పులపాలు కాక తప్పదు. ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించాలి.

- ఏడెనిమిదేండ్ల పాటు సాగునీటికి ఢోకా లేకుండా బ్రతికినం : జరపాల శ్రీను, నూర్జవన్‌పేట

ఏడెనిమిదేండ్ల పాటు సాగునీటికి ఢోకా లేకుండా గుండెలపై చేయి వేసుకుని భరోసాగా బతికినం. రైతులకు ఇప్పుడు కంటి మీద కునుకు కరువైంది. వానలు పడక, కాళేశ్వరం నీళ్లు రాక వేసిన పంటలను కాపాడుకోలేకపోతున్నాం. కాళేశ్వరం నీళ్లిస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందన్న ఉద్దేశంతో ప్రాజెక్ట్‌ను పడావు పెట్టిన కాంగ్రెస్ సర్కారు నిర్వాకం రైతులకు శాపంగా మారింది.

## బీసీలను మోసం చేసే పార్టీలకు పుట్టగతులుండవు

సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : బీసీలను మోసం చేసే పార్టీలకు పుట్టగతులుండవని తేల్చి చెప్పే సమయం ఆసన్నమైందని తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ సభ్యుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ అన్నారు. బీసీలు ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయాలను దక్కించుకునేందుకు చేసే బీసీ సామాజిక ఉద్యమానికి అన్ని వర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటించి తమ చైతన్యాన్ని చాటుకోవాలన్నారు. శనివారం కోదాడలోని పెన్షనర్స్ కార్యాలయంలో "ఆలోచనాపరుల వేదిక" ఆధ్వర్యంలో పి.శివశంకర్ 96వ జన్మదినోత్సవం సందర్భంగా "బీసీల కోసం శివశంకర్" అన్న సెమినార్ లో జూలూరు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మేలు చేస్తే జై కొడతాం, మోసం చేస్తే తిప్పి కొడతామనే దశకు బీసీ ఉద్యమం పదునెక్కిందన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను సంపూర్ణంగా అమలు జరిపేదాకా రాజకీయాలకు అతీతంగా బీసీలంతా ఒక్కతాటిపై నిలవాలన్నారు.

బీ.పీ. మండల్ కమిషన్ ను వేసింది జనతా పార్టీ అయితే దాన్ని అమలు చేసింది జనతాదళ్ ప్రధాని వి.పి.సింగ్ అని తెలిపారు. నేరం చేసినవాళ్లే న్యాయం చేస్తున్నట్లు నటించే పార్టీల అసలు రంగును తెలుసుకుని బీసీ ఉద్యమం అడుగులు వేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమానికి పాలేటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. రాయపూడి వెంకటేశ్వరరావు, రామిశెట్టి రామకృష్ణ, పందిరి నాగిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, పాలేటి రామారావు, ఆవుల రామారావు, పుప్పాల కృష్ణమూర్తి, బడుగుల సైదులు, ఉయ్యాల నరసయ్య, డి.ఎన్.స్వామి, డాక్టర్ బ్రహ్మం, బొల్లు రాంబాబు, హరి కిషన్, కస్తూరి రాములు, ముసి శ్రీనివాస్, బత్తుల ఉపేందర్ పాల్గొన్నారు.

## నిధులు లేకపోతే వరద నివారణ ఎట్లా?

**- మేడ్చల్‌లోని 16 మున్సిపాలిటీలకు మాన్‌సూన్ నిధులు కేటాయించని ప్రభుత్వం**

**- బీఆర్ఎస్ ప్రభుత్వం ఠంఛన్‌గా నిధులు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెండింగ్**

**- చిన్న చిన్న పనులు చేయలేకపోతున్న మున్సిపల్ అధికారులు**

సత్యమేవ జయతే - మేడ్చల్ మేడ్చల్ : ప్రభుత్వం మాన్‌సూన్ నిధులను విడుదల చేయకపోవడంతో వరద నివారణ చర్యలు ఎట్ల అన్న ప్రశ్న ఉదయిస్తున్నది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని జవహర్‌నగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, నిజాంపేట్ కార్పొరేషన్లు, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, కొంపల్లి, దుండిగల్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్, అలియాబాద్ మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు 16 మున్సిపాలిటీల్లో వరద పోటెత్తుతున్నది.

అయితే ప్రభుత్వం మాన్‌సూన్ నిధులను సకాలంలో విడుదల చేయకపోవడంతో సహాయక చర్యలు చేపట్టడంలో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిధులు విడుదల చేయడంలో తాత్సారం చేస్తోంది. ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్‌ల ద్వారా వచ్చే ఆదాయంతోనే మున్సిపాలిటీల నిర్వహణ అంతంతమాత్రంగానే కొనసాగుతుండగా.. ప్రస్తుతం వరద నివారణ చర్యలు చేపట్టలేకపోతున్నది.

- కొత్త మున్సిపాలిటీల్లో పరిస్థితి ఘోరం..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కొత్తగా ఏర్పాటైన మూడు మున్సిపాలిటీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. జిల్లాలో ఇటీవలే మూడుచింతలపల్లి, ఎల్లంపేట్, అలియాబాద్ మున్సిపాలిటీలుగా ఏర్పడ్డాయి. ఇంకా ఇక్కడ పూర్తిస్థాయి అధికారులను నియమించలేదు. ఇన్‌చార్జీలతోనే పాలనను నెట్టుకొస్తున్నారు. ప్రసుత్తం కురుస్తున్న వర్షాలతో వరద నివారణ చర్యలు తీసుకునేందుకు నిధులు లేకపోవడంతో ఏం చేయాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.మరోవైపు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండటంతో సమస్య పరిష్కారానికి ఏ అధికారిని కలువాలో స్థానికులకు అర్థం కావడం లేదు.

- ఉన్న నిధులు వాడాలంటున్న ఉన్నతాధికారులు..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో వరద నీటి సమస్య పరిష్కారానికి మున్సిపాలిటీలలో ఉన్న నిధులనే ఉపయోగించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అత్యవసర పరిస్థితులు వస్తే ముందుగా మున్సిపాలిటీలలోని నిధులను వినియోగించి తర్వాత ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించి నిధులను రాబట్టుకోవాలని సూచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతానికైతే నాలాల పూడికతీత, ఇతర చిన్న చిన్న సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకున్నా.. అత్యవసర పరిస్థితులు తలెత్తితే ఏం చేయాలన్నది ఆధికారులకు పాలుపోవడం లేదు.

## ప్రభుత్వ హాస్టళ్లలో.. పురుగుల అన్నమే పరమన్నమా..?

సత్యమేవ జయతే - మునిపల్లి మునిపల్లి : గత ప్రభుత్వ హయాంలో హాస్టళ్లలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన భోజనం ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హాస్టళ్లపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైపోయింది. దీంతో బుదేరా మహిళ డిగ్రీ రెషిడెన్సీయల్ హాస్టళ్ళల్లో సంబంధిత ప్రిన్సిపాల్ ఇష్టరాజ్యంతో విద్యార్థులకు రుచికరమైన భోజనాలు కరువయ్యాయి. మునిపల్లి మండలంలోని బుదేరా చౌరస్తాలో గల తెలంగాణ మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థులకు పురుగుల అన్నమే పరమాన్నం మాదిరిగా వడ్డిస్తున్నా పట్టించుకునే వారే లేరా అని పలు సంఘాల నాయకులు అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనాలు పెడుతున్నారా లేదా అని పలు సంఘాల నాయకులు మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్‌కు వెళ్లి తనిఖీలు చేపడుతుండగా వారిపై ప్రిన్సిపల్ దురుసుగా మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్‌లోకి రావాలంటే జిల్లా కలెక్టర్ అనుమతి ఉండాలి. అలాకాకుండా లోపలికి వస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బెదిరించినట్లు తెలిపారు. విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హాస్టల్‌లో తాము ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చెప్పిన వారిపై కూడా ప్రిన్సిపాల్ కక్ష గట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సంఘాల నాయకుల దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారు. విద్యార్థుల బాగుగోలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నా స్థానిక ప్రిన్సిపాల్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

విదుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న బుదేరా మహిళా డిగ్రీ రెసిడెన్సీయల్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని మండలంలోని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. హాస్టల్లో రుచికరమైన భోజనం పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చూడాలి : కలెక్టర్ రాహుల్ రాజ్




సత్యమేవ జయతే - మెదక్ మెదక్ : విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఆయన శనివారం సాయంత్రం పాపన్నపేట మండల పరిధిలోని మిన్పూర్ సబ్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా విద్యుత్ సరఫరా, నిర్వహణ ఏర్పాట్ల గురించి ఆరా తీశారు.

విద్యుత్ సరఫరాకు సంబంధించిన పరికరాలు, నిర్వహణ ఏర్పాట్లు, భద్రతా చర్యలు మొదలైన వాటిని పరిశీలించారు. అంతేకాకుండా సబ్ స్టేషన్ లోని సాంకేతిక పరికరాల పనితీరును పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. సబ్ స్టేషన్ లోని సాంకేతిక సిబ్బందికి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొమరారం లో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం




## బైక్ ర్యాలీ - పాల్గొన్న ఆదివాసీ యువత కొమరం బీమ్, బిర్సముండా,స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల కోసం పోరాడాలి.

ఇల్లందు మండలం, కొమరారం గ్రామం లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అల్ ఇండియా ట్రైబల్ ఫోరమ్ ఎ ఐ టి ఎఫ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, సభ నిర్వహించడం జరిగింది.

అల్ ఇండియా ట్రైబల్ ఫోరమ్ జిల్లా కన్వీనర్ మోకాళ్ళ రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో న్యూడెమోక్రసీ రాష్ట్రకార్యదర్శివర్గ నాయకుడు అవునూరి మధు, ఎ ఐ టి ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ నాగేశ్వరావు, పి వై ఎల్ రాష్ట్ర నాయకుడు మోతిలాల్ లు మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలను అడవుల నుండి వెళ్లగొట్టి, అడవిలో ఖనిజా సంపద బడా కార్పొరేట్, పెట్టుబడిదారులకు కట్టబెట్టే కుట్రలు చేస్తుందని, దానిలో భాగంగా ఆదివాసీ జాతిని ఆపరేషన్ కగర్ పేరు తో బుటకపు ఎన్కౌంటర్ పేరు తో చంపుతుందని,ఆపరేషన్ కాగారు ని రద్దు చేయాలనీ, ఆదివాసీ చట్టాలను నిరుగారుస్తుందని, 1/70 చట్టం,పిసా చట్టం అమలు చేయడం లేదని, ఐ టి డి ఎ లు ఉన్న ఆదివాసీ లకు పెద్దగా ఉపయోగం లేదని, అభివృద్ధి చేయడం లేదని, 70సంవత్సరాల స్వాతంత్ర భారతం లో నేటికీ ఆదివాసీ సమాజానికి విద్యా అందడం లేదని, నాణ్యమైన వైద్యం అందడం లేదని, ఇప్పటికి విద్యుత్, రవాణా సౌకర్యాలు, పాఠశాల లు, ఆసుపత్రి లేని ఆదివాసీ గ్రామాలు వేలాదిగా ఉన్నాయి అని, ప్రభుత్వం ఆదివాసీ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని, కేంద్ర ప్రభుత్వం అడవి సంరక్షణ చట్టం-2025 పేరుతో అడవి నుండి వెళ్లగొట్టే కుట్రలు చేస్తుందని, జల్ -జమిన్ - జంగిల్ - ఇజ్జత్ హమారా అంటూ ఆదివాసీ యువత కొమరం బీమ్, రాంజీ గోండు, బిర్స ముండా స్ఫూర్తి తో ఉద్యమం చేయాలనీ కోరారు.కొమరారం లో అల్ ఇండియా ట్రైబల్ ఫోరమ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ఆదివాసీ నాయకులు, ఎ ఐ టి ఎఫ్ జిల్లా నాయకులు మంగీలాల్,రజిత, నరసింహారావు, మాలు, జోగా క్రిష్ణ, నరసయ్య, భద్రయ్య, కుంజా క్రిష్ణ, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ ఆడబిడ్డల పండుగ


### విలువలను గుర్తుచేసే పవిత్రమైన రాఖీ పండుగ



జిల్లా సుజాతనగర్ ఆగస్టు 9భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంగ్రామాలలో రాఖీ పండుగ ను అన్న చెల్లెల్లు, అక్క తమ్ముళ్లు చే సందడి నెలకొన్న వాతావరణం మనభారతీయ సంస్కృతిలో రాఖీ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని అనుబంధాల పండుగగా రాఖీ పండుగను జరుపుకోవడం మన సాంస్కృతి సాంప్రదాయాలకు బ్రతికగా నిలుస్తుంది అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల చేతులకు రాఖీలు కట్టి,శుభాకాంక్షలు తెలుపుకున్నారుఈ సందర్భంగా పెద్ద ఆడపడుచులు మాట్లాడుతు శ్రావమాసంలో వచ్చే విశిష్టమైన పండుగ రాఖీ పండుగని అన్నారు. ఈ పండుగకోసం తోబుట్టువులంతా ఏడాదంతా ఎదురుచూస్తుంటారని, దూర ప్రాంతాల లో ఉన్న ఎంత దూరం ఉన్నప్పటికి కుటుంబ సభ్యులందరిని ఒక్కటి చేసి కుటుంబ బాంధ్యవ్యాంన్ని, బందుత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. రాఖీ పండుగ మన సమాజంలో ప్రేమ, నమ్మకం, రక్షణ అనే విలువలను గుర్తుచేసే పవిత్రమైన ఆచారమని, సోదర, సోదరీమణుల బంధాన్ని మాత్రమే కాకుండా పరస్పర గౌరవం, మానవతా భావన, సామాజిక ఐక్యతను బలపరుస్తుందన్నారు. ఈ రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు

# సముద్రంలో రహస్యమందిరం

విక్రమార్క చక్రవర్తి కుమారుడు కీర్తికేతుడు పరమలోభి. అతడి కుమారుడు విజయభాస్కరుడు తాతలా దయాపరుడు. తండ్రి విధించిన మరణశిక్ష నుంచి తప్పించుకుని, తల్లితో కలిసి వెళ్తూ దారిమధ్యలో కలభాషిణి అనే రాచకన్యను రక్షించాడు. యశస్కరుడనే రాజు కొలువులో చేరాడు. చేయని నేరానికి ద్వీపాంతర వాస శిక్షకు గురయ్యాడు. విజయభాస్కరుణ్ని బందీగా తీసుకెళ్తున్న ఓడ.. శోభావతికి సమీపంలోని ద్వీపం వైపుగా ప్రయాణిస్తున్నది. రెండురోజుల ప్రయాణం ముగిసేసరికి.. అకస్మాత్తుగా సముద్ర తుఫాను చెలరేగింది. ఓడ మునిగిపోతుందేమోననే భయంతో అందులో ఉన్నవారంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు. ఆ సమయంలో.. దూరంగా సముద్రం మధ్యనుంచి ఒక ఇనుప స్తంభం గాల్లోకి లేచి నిలబడింది. “ఆ స్తంభాన్ని చూశారా? అది నరబలి కోరుతున్నది. ఓడతోపాటు మనల్నందరినీ తనలోనికి లాగిపారేస్తుంది. అలా జరిగేలోపుగా దానికి మనలో ఎవరైనా స్వచ్ఛందంగా బలి కాగలిగితే.. మిగిలినవారందరూ ప్రాణాలతో బయటపడవచ్చు. ఎవరినీ బలవంతంగా ఒప్పించకూడదు. తోసేయకూడదు. ఈ విషయాన్ని ఓడలో ఉన్న అందరికీ చెప్పండి” అన్నాడు సరంగు.



“నేను ఎలాగూ శిక్షపడ్డవాణ్ని. ద్వీపంలో ఒంటరిగా చనిపోయే బదులు ఇప్పుడే మరణిస్తాను. నావల్ల మీరందరూ బతికితే అంతేచాలు” అని ముందుకొచ్చాడు విజయభాస్కరుడు. అంటూనే ఒక్క ఉదుటన ఎగిరి, సముద్రంలో దూకాడు. ఓడకంటే ముందుగా ఈదుకుంటూ ఆ ఇనుపస్తంభం వద్దకు చేరుకున్నాడు. అతడు పట్టుకోగానే ఆ స్తంభం.. ఎలాగైతే పైకి లేచిందో, అలాగే సముద్రంలోకి దిగబడి పోయింది. విజయభాస్కరుడు తన ప్రాణాలు పోయాయనే అనుకున్నాడు. కళ్లు తెరిచి చూసేసరికి.. ఎటుచూసినా రత్నమాణిక్యాలు, బంగారు తాపడాలతో అక్కడంతా దేదీప్యమానంగా ఉంది. ‘ఓహో! నేను చనిపోయి స్వర్గానికి వచ్చాను కాబోలు’ అనుకున్నాడు విజయభాస్కరుడు.అంతలో పెద్దపెద్ద కోరలతో, వికృతమైన ముఖం, పెద్దగుహలాంటి నోటితో ఒక భయంకరమైన రాక్షసి తానున్న వైపే రాసాగింది. ‘అయితే ఇది స్వర్గం కాదు.. నరకం కాబోలు’ అనుకున్నాడు విజయభాస్కరుడు. దాని కంటబడకుండా ఓ మూలగా దాక్కున్నాడు. ఆ రాక్షసి అక్కడంతా వెతికి కొన్ని వంటకాలను పెద్దపెద్ద పళ్లేల్లో నింపుకొని అక్కడినుంచి బయల్దేరింది. విజయభాస్కరుడు ఆ రాక్షసిని అనుసరించాడు. అక్కడినుంచి ఆ రాక్షసి వేరొక మందిరంలో ప్రవేశించింది. అక్కడ కొండంత ఎత్తులో ఈమెకంటే భయంకరమైన ఆకారంతో మరో రాక్షసి కూర్చుని ఉంది.

“ఏమే అయోముఖీ! ఇంతాలస్యం చేశావేం?! భోజనం సిద్ధం చేశావా?” అని అడిగింది.

“ఇదిగోనమ్మా!” అంటూ పళ్లేలు రెండూ ఆమె ముందు పెట్టింది అయోముఖి. ఆ పెద్దరాక్షసి.. పళ్లేల కేసి ఒకసారి ఆకలిగా చూసి..

“నరమాంసం ఏది?! ఈవేళ సముద్రంమీదికి లోహస్తంభాన్ని విడిచిపెట్టలేదా?” అని అడిగింది.

“విడిచిపెట్టానమ్మా! కానీ నరమాంసం రాలేదు. ఇదిగో ఇవే వచ్చాయి” అని సమాధానం ఇచ్చింది అయోముఖి.

పెద్దరాక్షసి గుండెలు బాదుకుంది.

“ఏదో చేటుకాలం దాపురించింది. ఈ జ్వాలాముఖి ఆయుర్దాయం తీరిపోయినట్లుంది. నిండా మూడువేల ఏళ్లు కూడా దాటకుండానే నేను చావాలి కాబోలు” అన్నది ఆందోళనగా.

“ఏమిటమ్మా! ఎందుకీ అర్థం లేని ఆందోళన. మీలాంటి అసహాయ శూరురాలిని ఎవరేం చేయగలరు?!” అన్నది అయోముఖి ధైర్యం చెప్పే ఉద్దేశంతో. అతి ప్రయత్నంమీద ఆమెను ఊరుకోబెట్టి..“ఎవడైనా లోహస్తంభానికి తగులుకుని వస్తేనే కదా.. ఈవేళ ఎవరూ రానేలేదమ్మా!” అన్నది అయోముఖి. “నువ్వు సరిగా చూశావా?” ఆత్రుతగా అడిగింది జ్వాలాముఖి.“చూశానమ్మా! ఎవరూ రాలేదు. ఇప్పటివరకు చేపలైనా, మనుషులైనా ప్రాణం పోయిన తరువాతనే కదా మన కూరల తట్టలో పడేది. ఇదంతా జరిగేది కాదు.. పెట్టేది కాదు. అసంభవమైన జాతకాన్ని రాసి, నిన్ను మయబ్రహ్మ చిరంజీవిని చేశాడు. మరేమీ భయపడకు. హాయిగా భోజనం చేయి” అన్నది అయోముఖి.ఆ మాటలు విని కొంత ధైర్యం తెచ్చుకుని, భోజనానికి ఉపక్రమించింది జ్వాలాముఖి. తింటున్నంతసేపూ తానెంతమంది మానవులను ఎన్నెన్నిరకాలుగా విరుచుకు తిన్నదో కథలు కథలుగా చెప్పసాగింది. అదంతా వింటున్న విజయభాస్కరుడు.. ‘ఇంత హింసకు పాల్పడిన రాక్షసి కూడా తన ప్రాణాల మీదికి వస్తున్నదంటే ఎంత చిత్రంగా ఏడ్చింది?!’ అని మనసులో అనుకున్నాడు.“ఇంతకూ మా హేమప్రభ ఏం చేస్తున్నదే?!” అడిగింది.. బ్రేవ్ మంటూ తేన్చి, మూతి తుడుచుకుంటూ జ్వాలాముఖి.

“చెలికత్తెతో కలిసి బొమ్మల పెళ్లి చేస్తున్నది. పిల్లలు చక్కగా ఆడుకుంటున్నారు” చెప్పింది అయోముఖి.సంతోషం కొద్దీ జ్వాలాముఖి మందహాసం చేసింది. ఆ చప్పుడు భరించలేక విజయభాస్కరుడు చెవులు మూసుకున్నాడు. కొద్దిసేపటికి అయోముఖి అక్కడినుంచి వెళ్లిపోయింది. జ్వాలాముఖి నిద్రకు ఉపక్రమించింది. విజయభాస్కరుడు మెల్లిగా ఆమె మంచం వద్దకు వెళ్లి, ఒరనుంచి సర్రున కత్తిని లాగాడు.జ్వాలాముఖిని తట్టి లేపాడు. నిద్రమత్తులో కళ్లు సరిగ్గా తెరవకుండానే విజయభాస్కరుణ్ని గమనించి.. “ఎవడవురా నువ్వు?” అని హుంకరించింది రాక్షసి.

మరొక్క క్షణంకూడా ఆలస్యం చేయకుండా, దాని తలకాయను ఆనపకాయ తరిగినట్లు తరిగేశాడు భాస్కరుడు. కొండంత దేహం కలిగిన ఆ రాకాసి కించిత్తు శబ్దం చేయకుండా కన్ను మూసింది. ఆ తరువాత అయోముఖి వద్దకు వెళ్లి, ఆమె చేత కూడా పరలోకయాత్ర చేయించాడు.

లోకకంటకులైన రాక్షసులను చంపాననే తృప్తి కలిగింది కానీ, అక్కడినుంచి బయటికి ఎలా వెళ్లాలో తెలియలేదు. ఏదైనా ఆధారం దొరుకుతుందేమోనని ఆ మందిరంలోనే తిరగసాగాడు. సముద్రం మధ్యలోని ఆ రహస్యమందిరానికి అనుబంధంగా అనేక భవంతులు, ఉద్యానవనాలు ఉన్నాయి.

ఒకచోట బొమ్మల పెళ్లిళ్లు చేస్తున్న హేమప్రభ కనిపించింది. అతిలోక సౌందర్యవతి అయిన ఆమెను చాలాసేపు కన్నార్పకుండా చూడసాగాడు విజయభాస్కరుడు. “అమ్మా గౌరీదేవీ! ఈవేళ నీ పెళ్లి చేసినందుకు మా చెలికి త్వరలోనే మంచి పెళ్లికొడుకు దొరికేలా చూడు” అన్నది హేమప్రభ సఖురాలు. ఆ మాటలతో సిగ్గు ముంచుకువచ్చి, చిరుకోపంగా మారగా.. “పోవే పిచ్చిమాటలూ నువ్వూనూ!” అంటూ ఆమెను మెల్లగా తట్టింది హేమప్రభ.

ఉద్యానంలో విహరిస్తుండగా వారి చూపులు విజయభాస్కరునిపై పడ్డాయి. తొలిచూపులోనే అతణ్ని తన మనోహరునిగా ఎంచుకుంది హేమప్రభ. ఆమె చెలికత్తె చొరవ తీసుకుని రాయబారం నడిపింది. విజయభాస్కరుడు స్వయంగా విక్రమార్కుని మనుమడని తెలుసుకుని ఎంతో సంతోషించింది.

“రాకుమారా! ఈమె విద్యాధర చక్రవర్తి విశ్వావసుని మనుమరాలు. దేవవ్రతుని కూతురు. ఈమె తల్లి రాక్షసి అయినా, ఈమెలో ఆ లక్షణాలు లేవు. నీకు తగినది” అన్నది చెలికత్తె.

హేమప్రభకు విజయభాస్కరునికి అప్పుడే గాంధర్వ వివాహం జరిగింది. దంపతులిద్దరూ ఆ రాత్రి అమరసుఖాలలో తేలారు. తెల్లవారుతూనే హేమప్రభ సఖురాలు గది తలుపులు దబదబా బాదింది.

“మీ అమ్మమ్మను, అయోముఖిని ఎవరో చంపేశారు” అని దుర్వార్త వినిపించింది.

హేమప్రభ దుఃఖిస్తూ అమ్మమ్మను చూడబోయింది. విజయభాస్కరుడు ఆమెను అనుసరించాడు.

“ఈమె లోకకంటకురాలు. చెప్పలేనంత హింసకు పాల్పడింది. అందుకని నేనే చంపాను” అని చెప్పాడు విజయభాస్కరుడు.

హేమప్రభ కళ్లు తుడుచుకుని..

“దీనికి ఇలాంటి చావు రావడం సమంజసమే! కానీ ఎంతైనా అమ్మమ్మ కదా అందువల్ల వద్దనుకున్నా దుఃఖం ఆగడంలేదు” అన్నది. ఆ తరువాత రాక్షస స్త్రీలిద్దరినీ ఖననం చేశారు.

చెలికత్తె తప్ప మరో నరమానవుడు లేని ఏకాంత లోకంలో కొత్తదంపతులు కొంతకాలం హాయిగా సుఖించారు. ఒకనాడు విజయభాస్కరుడు తన తల్లిని కలుసుకుని, త్వరలోనే తిరిగి వస్తానని.. వెళ్లడానికి మార్గం చూపమని కోరాడు.

“నిన్ను చూడకుండా ఒక్కక్షణమైనా నిలువలేను” అంటూ చాలాసార్లు అతని అభ్యర్థనను తోసిపుచ్చింది హేమప్రభ.

చివరికి.. “ఒక్కవారం రోజులు సమయం ఇస్తున్నాను. ఆలోపుగా తిరిగి రావాలి. ఇదిగో ఈ కంకణాన్ని చేతికి ధరించి, ఎదురుగా ఉన్న తటాకంలో మునిగావంటే.. నువ్వు కోరుకున్న చోటికి వెళ్లగలవు. మళ్లీ ఏదైనా తటాకంలో మునిగినప్పుడు నన్ను స్మరిస్తే ఇక్కడికే వచ్చేస్తావు” అని చెప్పింది.

ఆమె ఇచ్చిన కంకణం సహాయంతో విజయభాస్కరుడు శోభావతి పట్టణానికి వెళ్లాడు. తన తల్లిని గురించి ఆరా తీస్తే.. “కుమారుడు మరణించాడన్న వార్త విని, తీర్థయాత్రలు చేస్తూ ఈ దేశాన్ని విడిచిపెట్టి పోయింది” అని చెప్పారు. రాజైన యశస్కరుడు ఎలా ఉన్నాడని అడిగితే.. “అమాయకుడైన విజయభాస్కరుడి చావుకు కారణం అయ్యాడన్న బాధ.. ఆయనకు వైరాగ్యం కలిగించింది. రాజ్యాన్ని మంత్రులకు విడిచిపెట్టి ఆయన కూడా తీర్థయాత్రలకు వెళ్లిపోయాడు” అంటూ చెప్పారెవరో.

విజయభాస్కరుడు తన తల్లిని వెతుక్కుంటూ అనేక క్షేత్రాలు సందర్శించసాగాడు. చివరికి ఒక శివరాత్రి రోజున శ్రీశైలానికి వెళ్లాడు. ఉపవాస, జాగరాలతో మల్లికార్జునుణ్ని సేవించాడు. మరునాడు తెల్లవారుజామున స్నానానికి వెళ్తుండగా.. కోటితీర్థమనే బావిలో ఎవరో పడ్డ చప్పుడు వినిపించింది.

వెంటనే విజయభాస్కరుడు కూడా బావిలో దూకాడు. అందులో పడ్డది ఎవరో కాదు.. చారుమతి. ‘మరణము అకాలమున రాదు మహిని ఎవ్వనికిన్’.. అంటూ తాను చెప్పిన మాటలనే ఆమె కలవరిస్తున్నది. ఆమెకు ఉపచారాలు చేసి పూర్తిగా స్పృహ వచ్చేలా చేశాడు విజయభాస్కరుడు. అంతలో అక్కడికి యశస్కరుడు వచ్చాడు.

“నీ ఎడబాటుకు గురైన తల్లిని నేను స్వయంగా రక్షిస్తున్నాను” అని చెప్పాడు. “నేను చేసిన తప్పునకు పరిహారంగా నా రాజ్యాన్ని నీకు అర్పిస్తున్నాను. స్వీకరించు” అన్నాడు.

అలాకాదని అతడికేదో సర్ది చెబుతుండగా.. ఓ అందమైన అమ్మాయి పరుగెత్తుకుంటూ వచ్చింది.

వేషం చూస్తే జోగినిలా ఉంది కానీ, లక్షణాలను బట్టి చూస్తే రాచకన్య. చారుమతి చేయి పట్టుకుని.. “అత్తా! చెప్పకుండా ఎందుకు వచ్చావు? నువ్వేమైపోయావో అని ఎంత కంగారు పడ్డానో తెలుసా?!” అన్నది.. తన ఆదుర్దాను మాటల్లో కనబరుస్తూ.

విజయభాస్కరుడు అయోమయంగా చూశాడు. చారుమతీదేవి నవ్వుతూ.. “ఆనాడు దొంగలబారినుంచి కాపాడావు కదా.. కలభాషిణి నువ్వే పతివి కావాలని పట్టుబట్టి కూర్చుందట. నువ్వు చనిపోయావని తెలిసి, తండ్రి వేరొక పెళ్లి చేయడానికి నిశ్చయిస్తే.. ఇంట్లోనుంచి పారిపోయి వచ్చింది. నన్ను కంటికి రెప్పలా కాపాడుతున్నది” అన్నది.

విజయభాస్కరుడు బతికే ఉన్నాడనే సంగతి తెలిసి అందరూ ఆనందించారు. అందరూ కలిసి చంద్రప్రస్థ నగరానికి ప్రయాణమయ్యారు. అక్కడికి వెళ్లేసరికి రాజ్యకాంక్షతో కీర్తికేతుడు చంద్రప్రస్థంపై దండెత్తి వచ్చాడని, యుద్ధంలో ఓడిపోయి.. చంద్రగుప్తునికి బందీగా చిక్కాడని తెలియవచ్చింది.

విజయభాస్కరుడు మామగారిని కలుసుకుని, తండ్రిని విడిపించాడు. తప్పు తెలుసుకున్న కీర్తికేతుడు తిరిగి భార్యను, కొడుకును చేరదీశాడు. ఉజ్జయినికి వెళ్లేదారిలో ఆనాడు కలభాషిణిని ఎత్తుకుపోయిన దొంగల స్థావరాన్ని ముట్టడించి.. ఆ దొంగలందర్నీ బంధించాడు విజయభాస్కరుడు. వారు కూడబెట్టిన అపార ధనరాశులను తనతోపాటు తీసుకువెళ్లాడు.

మరికొంతకాలానికి విజయభాస్కరునికి పట్టాభిషేకం జరిగింది. కలభాషిణి, హేమప్రభలతో చాలాకాలం అతడు చిరంజీవిగా వర్ధిల్లాడు.

# బంపర్ ఆఫర్ అంటే ఇదే.. రైల్వే టికెట్ కొనుగోలు చేస్తే 20 శాతం డిస్కౌంట్..

పండుగ సీజన్‌లో వేర్వేరు తేదీల్లో ప్రయాణికుల రద్దీని ఈ ఆఫర్ విభజిస్తుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అభిప్రాయపడ్డారు. రెండు వైపులా ప్రత్యేక రైళ్లు సరిగ్గా ఉపయోగపడతాయి. ప్రయాణికులు సులభంగా టిక్కెట్లు పొందగలుగుతారు. ప్రెస్, మీడియా, స్టేషన్లలో ప్రకటనల ద్వారా..%: దేశవ్యాప్తంగా పండుగలు వచ్చినప్పుడల్లా దాదాపు ప్రతి రైల్వే స్టేషన్‌లో భారీ జనసమూహం కనిపిస్తుంది. ప్రజలు వేల కిలోమీటర్లు నిలబడి ప్రయాణించాల్సి ఉంటుంది. ఈ రద్దీ, సురక్షితమైన ప్రయాణం కోసం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రయాణికుల కోసం శుభవార్త అందించారు. దీని ప్రకారం.. మీరు అప్ అండ్ డౌన్ టిక్కెట్లు బుక్ చేసుకుంటే మీకు 20 శాతం తగ్గింపు అందించనుంది రైల్వే. దీనికి సంబంధించి, రైల్వే మంత్రిత్వ శాఖ "రౌండ్ ట్రిప్ ప్యాకేజీ"ని ప్రారంభించింది.



పండుగ సీజన్‌లో రైళ్లలో భారీ రద్దీని, టిక్కెట్ల కోసం రద్దీని నివారించడానికి భారతీయ రైల్వేలు ఒక కొత్త పథకాన్ని ప్రారంభించాయి. దీని పేరు రౌండ్ ట్రిప్ ప్యాకేజీ ఫర్ ఫెస్టివల్ రష్. ప్రయాణం సౌకర్యవంతంగా, సౌకర్యవంతంగా ఉండేలా రెండు ట్రిప్పులకు తక్కువ ధరలకు టిక్కెట్లు ఇవ్వడం ద్వారా వేర్వేరు రోజులలో జనాన్ని విభజించడం ఈ పథకం లక్ష్యం.


# తలనొప్పి అధికంగా ఉందా..? అయితే ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..!

ప్రస్తుతం చాలా మంది నిత్యం ఒత్తిడితో సతమతం అవుతున్నారు. ఆందోళన కూడా ఇబ్బందులకు గురి చేస్తోంది. దీంతో మానసికంగా తీవ్రంగా కుంగి పోతున్నారు. కొందరు డిప్రెషన్ బారిన కూడా పడుతున్నారు. దీని నుంచి బయట పడలేకపోతున్నారు. చాలా మందికి మానసిక ఆరోగ్యం దెబ్బ తింటోంది. దీని కారణంగా తలనొప్పి కూడా వస్తోంది. అయితే తలనొప్పి వచ్చేందుకు ప్రధాన కారణం మానసిక ఒత్తిడే అయినప్పటికీ ఇది వచ్చేందుకు పలు ఇతర కారణాలు కూడా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే తలనొప్పి వస్తే చాలా మంది మెడికల్ షాపుల్లో లభించే మందులను తెచ్చి వేసుకుంటారు. దీంతో తాత్కాలికంగా నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. కానీ ఇలా మందులను దీర్ఘకాలం పాటు వాడడం అంత మంచిది కాదు. కనుక ఈ మందులకు బదులుగా సహజసిద్ధమైన చిట్కాలను పాటించాలి. దీంతో తలనొప్పి ఇట్టే తగ్గిపోతుంది. పైగా ఇది దీర్ఘకాలంలో మంచి ప్రభావం చూపిస్తుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**నీళ్లను తాగాలి..**

చాలా మంది నిత్యం పని ఒత్తిడిలో పడి నీళ్లను సరిగ్గా తాగరు. దీంతో శరీరంలోని ద్రవాలు త్వరగా ఖర్చుయిపోతాయి, డీహైడ్రేషన్ బారిన పడతారు. దీని వల్ల తలకు రక్త సరఫరా తగ్గిపోతుంది. ఇది తలనొప్పికి కారణం అవుతుంది. కనుక మీకు తలనొప్పిగా ఉంటే నీళ్లను బాగా తాగండి. అది నీళ్లను తాగకపోవడం వల్ల వచ్చిన నొప్పి అయితే నీళ్లను తాగిన వెంటనే ఇట్టే తగ్గిపోతుంది. తలనొప్పి తగ్గేందుకు చల్లని ప్యాక్ కూడా ఎంతగానో పనిచేస్తుంది.

కొన్ని ఐస్ ముక్కలను ఒక వస్త్రంలో లేదా ప్లాస్టిక్ బ్యాగ్‌లో చుట్టి తలనొప్పి ఉన్న చోట మర్దనా చేసినట్లు పెడుతుండాలి. దీంతో తలకు



రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. మార్కెట్‌లో మనకు కోల్డ్ కంప్రెస్ ప్యాక్స్ కూడా లభిస్తాయి. వాటిల్లో ఐస్ ముక్కలను వేసి ఉపయోగించుకోవచ్చు. దీని వల్ల చాలా రిలీఫ్ ఉంటుంది.

**అల్లం టీ..**

తలనొప్పిగా ఉన్నవారు అల్లం టీని సేవిస్తున్నా ఫలితం ఉంటుంది. అల్లంలో సహజసిద్ధమైన యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. చిన్న అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. రుచి కోసం నిమ్మరసం, తేనె కలపవచ్చు. ఇలా అల్లం టీని తాగుతుంటే తలనొప్పి నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. పెప్పర్ మింట్ ఆయిల్ కూడా ఈ సమస్యకు బాగానే పనిచేస్తుంది. ఇందులో మెంథాల్ ఉంటుంది.

ఇది కండరాలను ప్రశాంతంగా మారుస్తుంది. దీంతో తలనొప్పి తగ్గిపోతుంది. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. కొబ్బరినూనె లేదా బాదంనూనెలో కొన్ని చుక్కల పెప్పర్‌మింట్ ఆయిల్ కలిపి తలపై నొప్పి ఉన్న చోట ఈ మిశ్రమాన్ని అప్లై చేసి సున్నితంగా మర్దనా చేయాలి. దీంతో నొప్పి తగ్గిపోతుంది.

**కెఫీన్..**

నుదురు, కణతలు, మెడ, భుజాలు వంటి భాగాలపై సున్నితంగా మర్దనా చేస్తున్నా ఉపయోగం ఉంటుంది. ఆయా భాగాల్లో దృఢంగా ఉండే కండరాలు వదులు అవుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో తలనొప్పి తగ్గుతుంది. తలనొప్పికి కాఫీ కూడా చక్కని ఔషధంలా పనిచేస్తుంది. ఇందులో ఉండే కెఫీన్ రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీంతో తలనొప్పి తగ్గిపోతుంది. అయితే కెఫీన్‌ను రోజుకు 400 మిల్లీగ్రాములకు మించి తీసుకోరాదు. కనుక రోజుకు 2 లేదా 3 కప్పులకు మించి కాఫీని తాగకూడదు. మెగ్నిషియం అధికంగా ఉండే పాలకూర, నట్స్, విత్తనాలు, డార్క్ చాక్లెట్ వంటి ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవి నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. తలలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఈ చిట్కాలను పాటిస్తే తలనొప్పిని సులభంగా తగ్గించుకోవచ్చు.


# బొక్కలు సక్కగుండాలంటే..

అపసవ్యమైన జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్లతో ఎముకల ఆరోగ్యం దెబ్బతింటున్నది. శరీరంలో క్యాల్షియం కరువై.. బొక్కలను గుల్ల చేస్తున్నది. తెలిసీతెలియక చేస్తున్న చిన్నచిన్న పొరపాట్లు కూడా.. సమస్యను తీవ్రం చేస్తున్నాయి. ఈ క్రమంలో ఎముకల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

ధూమపానం, మద్యపానం ఎముకల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. ముఖ్యంగా ధూమపానం వల్ల ఎముకలకు రక్తసరఫరాలో అంతరాయం కలుగుతుంది. ఇక ఆల్కహాల్ ఎక్కువగా తాగినా.. శరీరంలో క్యాల్షియం స్థాయులు తగ్గిపోతాయి. దీర్ఘకాలంలో ఎముకలు బలహీనపడి.. చిన్నచిన్న దెబ్బలకే విరిగిపోతాయి. కాబట్టి, ఈ దురలవాట్లకు దూరంగా ఉంటే.. ఎముకలు బలంగా ఉంటాయి.

కాఫీలు, కొన్ని రకాల ఎనర్జీ డ్రింక్స్‌తోపాటు సోడా లాంటి కార్బొనేటెడ్ వాటర్ ఎక్కువగా తీసుకున్నా.. ఎముకలు బలహీనపడుతాయని నిపుణులు చెబుతున్నారు. కాఫీలో ఉండే కెఫిన్ వల్ల శరీరంలోని క్యాల్షియం బయటకు వెళ్లిపోతుంది. ఇక ఎనర్జీ డ్రింక్స్, సోడాలో ఉండే ఫాస్ఫరిక్ యాసిడ్.. శరీరం క్యాల్షియాన్ని శోషించుకోనివ్వదు. దాంతో, ఎముకల ఆరోగ్యం దెబ్బతింటుంది. వీటికి బదులుగా క్యాల్షియం అధికంగా లభించే పాలు, హెర్బల్ టీలు తాగడం మంచిదని సూచిస్తున్నారు. బొక్కలు గట్టిగా ఉండాలంటే.. శరీరంలో కావాల్సినంత విటమిన్-డి ఉండాలి.


దీనికోసం ఉదయపు ఎండలో 15-20 నిమిషాలు గడిపితే సరిపోతుంది. అంతేకాకుండా.. ఎముకలపై కొద్దిగా ఒత్తిడి




పడినప్పుడే.. అవి మరింత దృఢంగా మారుతాయి. అలాకాకుండా, ఒకే దగ్గర గంటల తరబడి కదలకుండా కూర్చుంటే.. ఎముకల సాంద్రత తగ్గుతుంది. దాంతో అవి బలహీనంగా మారతాయి. అందుకే, ఆఫీస్‌లో పనిచేసేటప్పుడు గంటకొకసారైనా లేచి నిలబడి, ఓ 10-15 నిమిషాలు నడవడం మంచిది. ఎముకలతోపాటు వెన్నెముక బలంగా ఉండటానికి తగిన వ్యాయామాలు చేయాలి.

## ఈ ఐదువ్యాధులతో కంటిచూపును కోల్పోయే ప్రమాదం..!

# చిన్న సమస్య అయినా నిర్లక్ష్యం వద్దు..!



శరీరంలోని జ్ఞానేంద్రియాలలో ప్రధానమైనవి కళ్ళు. అందుకే సర్వేంద్రియానం నయనం ప్రధానం అనేది. కళ్ళు హావభావాలను సైతం విడమరచి చెబుతాయి. మన సౌందర్యానికి ప్రముఖ పాత్ర వహించేవి అద్భుతాలని.. అందాలని చూపించగలేవి కళ్ళు మాత్రమే. ఈ కళ్ళతోనే యావత్ ప్రపంచం అందాలను చూస్తున్నాం. చూపు ఎంతో విలువైందని.. దాన్ని కాపాడుకోవాలని ఎప్పటి నుంచి మన ఇంట్లోని పెద్దల నుంచి వైద్య నిపుణుల వరకు చెబుతూ వస్తున్నారు. ప్రస్తుత కాలంలో స్క్రీన్ సమయం విపరీతంగా పెరిగింది. అలాగే, జీవనశైలిలో మార్పుల కారణంగా చాలామంది దృష్టి లోపాల బారినపడుతున్నారు. 2022లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రచురించి ఓ నివేదిక ప్రకారం.. భారత్‌లో దాదాపు 4.95 మిలియన్ల మంది అంధులు, 7కోట్లకుపైగా దృష్టి లోపంతో బాధపడుతున్న వారున్నారు. వీరిలో 0.24 మిలియన్ల అంధ మంది పిల్లలు ఉన్నారు. చాలామంది పుట్టుకతో వచ్చే అంధత్వానికి గురవుతున్నప్పటికీ.. చాలామంది తమ ఆరోగ్య సమస్యలను పట్టించుకోకపోవడంతో సమస్యల గురించి దృష్టి సారించక సమస్యల బారినపడుతున్నారు. ఇందులో ఐదు కంటి సమస్యల గురించి తెలుసుకుందాం రండి..!

**చూపు మందగించడం..**

60 సంవత్సరాలు పైబడిన వారిలో వయసు సంబంధిత సమస్యల బారినపడుతుంటారు. పెరుగుతున్న వయసుతో రెటీనా దెబ్బతినడం ప్రారంభమవుతుంది. దాంతో నొప్పి ఏం లేనప్పటికీ.. కొంతకాలం తర్వాత క్రమేనా కంటి చూపును కోల్పోతారు.

**గ్లాకోమా..**

గ్లాకోమా అనేది మీ కంటి వెనుక భాగంలో ఉన్న ఆప్టిక్ నాడిని దెబ్బతీసే వ్యాధుల సమూహం. గ్లాకోమా రోగుల్లో సగానికిపైగా వ్యాధి గురించి తెలియదు. ఎందుకంటే ఇది చాలా నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది. మొదట సైడ్ విజన్ తగ్గుతుంది. ఆ తర్వాత పూర్తిగా చూపును కోల్పోతారు.

**కంటి శుక్లాలు..**

వృద్ధాప్యంలో కంటిశుక్లం అత్యంత సాధారణ కనిపించే కంటి సమస్య. ఇందులో ఒకటి, రెండు కళ్ళలోని లెన్స్ ప్రొటీన్ల కారణంగా మబ్బుగా కనిపిస్తాయి. ఈ ప్రొటీన్లు దట్టంగా ఏర్పడడం వల్ల.. మీ కళ్ళలోని లెన్స్ కంటిలోని ఇతర భాగాలకు స్పష్టమైన చిత్రాలను పంపకడం కష్టతరం చేస్తుంది. ఫలితంగా దృష్టిని దెబ్బతీస్తుంది.

**డయాబెటిక్ రెటినోపతి..**

మధుమేహం ఉన్న రోగులకు రెటినోపతి ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అధిక రక్తంలో చక్కెర కారణంగా.. రెటీనాలోని చిన్న రక్త నాళాలు దెబ్బతినడం ప్రారంభమవుతుంది. ఈ పరిస్థితిలో లీకేజ్.. అసాధారణంగా పెరిగే ప్రమాదం ఉంటుంది. దాంతో ఇది అంధత్వానికి దారితీస్తుంది.

**రెటినిటిస్ పిగ్మెంటోసా..** రెటినిటిస్ పిగ్మెంటోసా అనేది కాలక్రమేణా కంటికి హాని కలిగించే వ్యాధి. ఈ అరుదైన వ్యాధి ఒక తరం నుంచి మరొక తరానికి వ్యాపిస్తుంది. లక్షణాలు తరచుగా బాల్యంలోనే కనిపిస్తాయి. రాత్రిళ్లు, తక్కువ కాంతిలో దూరదృష్టి లోపంతో ప్రారంభమవుతాయి. ఈ సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి.. అవసరమైన మేరకు చికిత్స తీసుకోవాలి. అప్పుడే కంటి చూపును కాపాడుకోగలుగుతారు.

# ఈ పండ్లు ఏమిటో.. ఇవి అందించే లాభాలు ఏమిటో తెలిస్తే.. ఆశ్చర్యపోతారు..!





పండ్లు అంటే సాధారణంగా తియ్యగా ఉంటాయి. కొన్ని తియ్యగా ఉండకపోయినా చప్పగా లేదా పుల్లగా ఉంటాయి. అయితే మీకు తెలుసా..? ఇప్పుడు మేం చెప్పబోయే ఈ పండు మాత్రం చేదుగా ఉంటుంది. వాసన కూడా అంత నచ్చేదిగా ఉండదు. కానీ ఇది కూడా పండ్ల జాబితాకే చెందుతుంది. ఇంతకీ అదేం పండు అని అడగబోతున్నారా..? ఏమీ లేదండీ.. అదే.. నోని ఫ్రూట్. ఇది ఆకుపచ్చ-పసుపు రంగుల కలయికలో ఉంటుంది. ఆసియా, ఆస్ట్రేలియాలలో అనేక ప్రాంతాల్లో ఈ పండ్లను వాడుతుంటారు. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కనుక దీంతో పలు ఔషధాలను కూడా తయారు చేస్తారు. ఈ పండ్లకు సుమారుగా 2వేల ఏళ్లకు పైగా చరిత్ర ఉందని చెబుతున్నారు. ఇది వాస్తవానికి పండే అయినా రుచి చేదుగా ఉంటుంది కనుక దీన్ని చాలా మంది జ్యూస్ రూపంలో తీసుకుంటారు. ఈ పండు మాత్రమే కాదు, దీని జ్యూస్ కూడా మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు.

**రోగ నిరోధక శక్తికి..**

నోని పండ్లలో ఫ్లేవనాయిడ్స్, లిగ్నన్స్, ఇరిడాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది కనుక వీటి జ్యూస్‌ను తాగితే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థను మెరుగ్గా పనిచేసేలా చేస్తాయి. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలను తగ్గిస్తుంది. బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ ఇన్ఫెక్షన్ల నుంచి సురక్షితంగా ఉండవచ్చు.

**ఆర్థరైటిస్ నొప్పులకు..**

నోని పండ్లలో సహజసిద్ధమైన యాంటీ ఇన్‌ఫ్లామేరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్స్‌గా వాడవచ్చు. ఈ పండ్ల జ్యూస్‌ను తాగుతుంటే నొప్పులు తగ్గుతాయి. వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. నోని పండ్లలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు కీళ్లను ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. సర్వికల్ స్పాండిలైసిస్ అనే సమస్యతోపాటు ఆస్టియో ఆర్థరైటిస్ అనే సమస్య ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ పండ్ల జ్యూస్‌ను రోజూ తాగితే కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్త నాళాల వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె సంబంధ సమస్యలు రావు. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**డయాబెటిస్ ఉన్నవారికి..**

నోని పండ్ల జ్యూస్ ను తాగితే షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా నోని పండ్ల జ్యూస్‌ను రోజూ సేవిస్తుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల కొందరికి అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు దీనికి దూరంగా ఉండాలి. నోని పండ్ల జ్యూస్ చేదుగా ఉంటుంది కనుక అందులో కొందరు చక్కెర లాంటివి కలిపి తాగుతారు. అలా తాగితే ఉపయోగం ఉండదు. నేరుగానే ఈ జ్యూస్‌ను సేవించాల్సి ఉంటుంది.

# బాబోయ్.. భారీగా పెరిగిన బంగారం ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో రేట్లు ఎలా ఉన్నాయంటే..

ధరలు చుక్కలు చూపిస్తున్నాయి.. ఏకంగా లక్షమార్కు దాటిన పసిడి ధరలు.. నాన్‌స్టాప్‌గా పెరుగుతూనే ఉన్నాయి.. ఏకంగా లక్షా 3 వేల రూపాయల మార్క్ దాటిన.. స్వచ్ఛమైన పసిడి ధర సరికొత్త రికార్డును తిరగరాసింది. ఇక వెండి ధర కూడా అదే స్థాయిలో భారీగా పెరిగింది.

బంగారం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి.. ఏకంగా లక్షమార్కు దాటిన పసిడి ధరలు.. నాన్‌స్టాప్‌గా పెరుగుతూనే ఉన్నాయి.. ఏకంగా లక్షా 3 వేల రూపాయల మార్క్ దాటిన.. స్వచ్ఛమైన పసిడి ధర సరికొత్త రికార్డును తిరగరాసింది. ఇక వెండి ధర కూడా అదే స్థాయిలో భారీగా పెరిగింది. కాగా.. ఆదివారం (ఆగస్టు 10) ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.. ఆగస్టు 10 2025 ఉదయం ఆరు గంటలకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశియంగా బంగారం, వెండి రేట్లు ఇలా ఉన్నాయి.

24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 1,03,040 గా ఉంది.

22 క్యారెట్ల పసిడి పది గ్రాముల ధర రూ.94,450 గా ఉంది.

వెండి ధర కిలో ధర రూ.1,17,000 లుగా ఉంది.

అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,03,040 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.94,450 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,27,000 గా ఉంది.

# జిల్లాలోని ఆదివాసీ ప్రజలను అన్ని రంగాల్లో ముందుంచడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్‌లి

**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి కొత్తగూడెం క్లబ్ వరకు పోలీస్ అధికారులు,ఆదివాసీ నాయకులు, స్థానికులతో భారీ ర్యాలీ నిర్వహణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**





ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణం నుండి కొత్తగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు.కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పోలీస్ అధికారులు ఆదివాసీ నాయకులు ప్రజలు స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం కొత్తగూడెం క్లబ్లో ఈ ర్యాలీ నందు పాల్గొన్న ఆదివాసీ నాయకులు ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉ ందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఆదివాసి జిల్లాగా పేరొందిన భద్రాద్రి జిల్లాలో నివసించే ఆదివాసి ప్రజలు అన్ని రంగాల్లో ముందుండేలా చూడడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగానే ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల కోసం ప్రభుత్వం తరపున జిల్లా పోలీస్ శాఖ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసి ప్రజలకు విద్య,వైద్యం, రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శిక్షణ తరగతులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. చర్ల మండలంలోని చెన్నాపురం,పూసుగుప్ప సరిహద్దు గ్రామాల్లో సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో రెండు మొబైల్ హాస్పటల్ లను, దుమ్ముగూడెంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను,పూసగుప్ప నుండి చత్తీస్గఢ్ సరిహద్దు వరకు రెండు కిలోమీటర్ల దూరం రోడ్డును సుమారుగా మూడు కోట్ల రూపాయలతో నిర్మించడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత యువతకు ఉపయోగపడే విధంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ శాఖ సహకారంతో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ పునరావాస పాలసీకి ఆకర్షితులై ఈ సంవత్సర కాలంలో సుమారుగా 300 మందికి పైగా నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు లొంగిపోవడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీలకు అండగా ఉంటూ వారి సంక్షేమం,అభివృద్ధి కొరకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం జిల్లాలోని ఆదివాసీ కుటుంబాల నుండి ఉద్యోగాలలో మరియు చదువులో ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న వారందరికీ ఈ సందర్భంగా సహపంక్తి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్,చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది,ఆదీవాసీ నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె





హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థులు అనుబంధ సంఘాల నాయకులు ఆదివాసీ ప్రముఖులు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలతో పాటు ఆదివాసి సోదర సోదరీమణుల సాంస్కృతిక సంపద జీవన విధానం సంప్రదాయాలపై హృదయపూర్వక అభినందనలు తెలిపారుఆదివాసి సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విద్య ఆరోగ్యం ఉపాధి అవకాశాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు పాటలతో కార్యక్రమాన్ని అలరించారు ఆదివాసి హక్కుల పరిరక్షణలో ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్



కొత్తగూడెం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ సభ్యులు సత్తాచాటాలని యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్ అన్నారు. రెవిన్యూ మంత్రి పొంగులేటి కార్యాలయంలో జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ యువజన కాంగ్రెస్ జండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్త కూడా ఎన్నికల ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం కేవలం యువజన కాంగ్రెస్ మాత్రమే కల్పిస్తుందని అన్నారు. గత ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటు కోసం యువజన కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించిందని, రానున్న స్థానిక ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ శ్రేణులకు కూడా అవకాశం ఇచ్చేలా పార్టీ నిర్ణయాలు ఉంటాయని ఆయన అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణ మాఫీ, రైతు భరోసా, పేదల ఇంటికి ఉచిత కరెంటు, సన్నబియ్యం పంపిణీ తదితర సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి యువత కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, సూర్ప తరుణ్ రెడ్డి, యెడారి ప్రదీప్, గుంపుల రవితేజ, జిల్లా జనరల్ సెక్రటరీలు రామ్మూర్తి, మతిన్, పవన్, ప్రణయ్, మరియు యూత్ కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, కార్యకర్తలు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# హక్కుల సాధనలో ఆదివాసీలు ఐక్యంగా నిలబడాలి



హక్కులు, చట్టాల సాధనలో దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు ఐక్యంగా నిలబడాలని ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీలు పాలకుల విధానాలను ప్రశ్నించాలని ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జరిగిన వివిధ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీ ఏ జి ఎస్ )నాయకులు, సిపిఎం నాయకులు పిలుపు నిచ్చారు. ఆదివాసీలకు ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేస్తూ కొమరం భీమ్ విగ్రహంకు పూల మాల వేసి నివాళ్లు అర్పించి ఆదివాసీ అమరుల పోరాట పటిమను కొనియాడారు. అదేవిధంగా ఇందిరానగర్, సుందరయ్య నగర్ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు వజ్జా సురేష్, కొడెం బోస్, మూతి రాజశేఖర్,సిపిఎం నాయకులు అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు లు పాల్గొన్నారు. ఇందిరా నగర్ లో ఆదివాసీ పెద్దలు, మహిళలు బచ్చల కృష్ణ మూర్తి, జారా కృష్ణ, చాట్ల శ్రీనివాస్, జోగా రాంబ్రహ్మం, ఈసం రామస్వామి, కిన్నెర రుక్మిణి, ఉండం సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు చీర పుట్టు పంచ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్



పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన చాకలి భాగ్యమ్మ మనవరాలు, మనవడు, పట్టుచీర, పుట్టు పంచ, నూతన గృహప్రవేశానికి వారి ఆహ్వానం మేరకు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టౌన్ ఉపాధ్యక్షులు చాకలి నరసింహ, చాకలి వెంకటేష్, చాకలి శ్రీకాంత్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు



పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన సునీల్ అన్న కూతురు నాన్సీ హేప్సీబా, సందేశ్ ప్రసాద్ ల పెళ్లి శనివారం ఎం.బి చర్చి కావరమ్మ పెట్ట, జడ్చర్లలో జరిగిన వేడుకకు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, తెలుగుదేశం నాయకులు ఎస్ రామన్ గౌడు,వి. భాను ప్రకాష్ రెడ్డి, పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్, టీవీఎస్ షోరూం యజమాని బుజ్జి రెడ్డి ,రణధీర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఫ్లవర్ బొకే ఇచ్చి ఆశీర్వదించారు

## రాష్ట్రంలోని కొత్త పట్టాదారు రైతులు ఈనెల 13వ తేదీలోగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ .**



వరకు పట్టాపాసు బుక్వచ్చినా, అంతకు ముందు బీమా చేసుకోని రైతులు చేసుకోవాలని తెలిపింది. కొత్త రైతులు దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారుపాసు బుక్ జిరాక్స్ కానీ, ఎమ్మార్వోతో డిజిటల్ సంతకం అయిన డిఎస్ పేపర్, రైతు ఆదార్ కార్డు, నామినీ ఆదార్ కార్డులతో దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించారు.

14 ఆగస్టు 1966 నుంచి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే బీమాకు అర్హులు.అదార్ కార్డులో 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచనలు చేసింది.

## ఆదివాసీ సంస్కృతి %-% సంప్రదాయాలే మన అసలైన వారసత్వ సంపద ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్



'ప్రపంచ ఆదివాసీ దినోత్సవం' సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ఆదివాసీ సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు."ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలే మన వారసత్వానికి అసలైన సంపద. గిరిజన సమాజం ఎన్నో కష్టాలు, పోరాటాలు ఎదుర్కొంటూ తన ప్రత్యేకతను కాపాడుకుంది. సమాజాభివృద్ధిలో ఆదివాసుల పాత్ర అపారమైనది. వారి హక్కుల పరిరక్షణ, జీవన విధానాల సంరక్షణ, సమాన హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని ప్రభుత్వ విప్ పిలుపునిచ్చారు.హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆదివాసి భవన్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి సీతక్క,అడ్లూర్ లక్ష్మణ్,మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్,రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్,పలు ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి . ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రికి తిలకధారణ చేసి, రాఖీ కట్టి, ఆయురారోగ్యాలు, సర్వాంగ సౌఖ్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు తినిపించి సోదరభావాన్ని వ్యక్తం చేశారు.. రాఖీ పండుగ శుభాకాంక్షలు అందించారు. రాఖీ పండుగ సోదరుడు%-%సోదరి అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇది పరస్పర ప్రేమ, రక్షణ, విశ్వాసానికి ప్రతీక అని సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, సౌభ్రాతృత్వంతో జీవించాలని ఆకాంక్షించారు..

## మంత్రి కోమటిరెడ్డికి రాఖీ కట్టిన

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి



రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రి కి తిలక ధారణ చేసి, ఆప్యాయంగా రాఖీ కట్టి, ఆయురారోగ్యాలు, సర్వాంగ సౌఖ్యం కలగాలని ఆకాంక్షించారు. సహోదరుడు సహోదరి బంధానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగలో భాగంగా మంత్రి కి మిఠాయిలు తినిపించారు..మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, రాఖీ పండుగ అనేది మనసును కలిపే, కుటుంబ బంధాలను బలపరిచే అందమైన ఆచారం అని, అక్కా చెల్లెళ్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ తనతో ఉంటాయని తెలిపారు. దేశంలో సౌహార్దం, శాంతి నెలకొని అందరూ సుఖసంతోషాలతో జీవించాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు..

### బీసీ 42 శాతం రిజర్వేషన్స్ పై పార్లమెంట్ చట్టం తేవాలి.



: 42 శాతం రిజర్వేషన్లపై పార్లమెంటులో చట్టం తేవాలని జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనువాస్ మాట్లాడుతూ.. అనివార్యంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ ప్రజలు చైతన్యం అయ్యారని అన్నారు కాంగ్రెస్ పార్టీ బీసీ అంశాన్ని ముందుకు తేవడం ఆహ్వానిస్తున్నాం అన్నారు కాని బీజేపీ మాత్రం 42శాతం బీసీ రిజర్వేషన్ పై ఒక స్పష్టత లేకుండా ద్రోహం చెయ్యడానికి ప్రయత్నం చేస్తోంది అన్నారు బీజేపీ ఎ న్నటికీ అప్పటికి, ఇప్పటికి ముమ్మాటికీ పేద బడుగు బలహీన అణగారిన వర్గాల వ్యతిరేకి అన్నారు..

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రక్షాబంధన్ ఉత్సవాలు

ఈరోజు రాకీ పండుగ సందర్భంగా స్థానిక తొర్రూరు బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళా %దీ=హా% నాయకులు తొర్రూర్ మండల్ పార్టీ టౌన్ పార్టీ నాయకులకు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు రాఖీ పండుగను "రక్షా బంధన్" అని కూడా అంటారు. ఇది అన్నాచెల్లెళ్ళ మధ్య ప్రేమ, అనుబంధం, పరస్పర రక్షణను సూచించే హిందూ పండుగ.

ఈ రోజున చెల్లెళ్లు తమ అన్నలకు రాఖీ (రంగురంగుల దారం) కడతారు.

రాఖీ కట్టడం అనేది "నేను నిన్ను ప్రేమిస్తున్నాను, నువ్వు ఎల్లప్పుడూ నన్ను రక్షించాలి" అనే సంకేతం.

అన్నలు తమ చెల్లెళ్లకు బహుమతులు ఇస్తారు, జీవితాంతం రక్షణ వాగ్దానం చేస్తరు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు ఎక్స్ జెడ్పిటిసి శ్రీనివాస్ తొర్రూర్ టౌన్ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ



ఫ్లోర్ లీడర్ ఎన్నామనేని శ్రీనివాసరావు నాయకులు శ్రీరామ్ సుధీర్ రెడ్డి, జై సింగ్, కర్నె నాగరాజు, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు అంకుస్, భాస్కర్, మరియు మహిళా నాయకులు సుచరిత, బండి సంధ్య, పూలమ్మ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పల్లె రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**రహదారుల నిర్మాణంతో గ్రామాలను అనుసంధానిస్తున్నాం**

**ప్రతి గ్రామానికి పక్కా రహదారుల నిర్మించేదిశగా ప్రణాళిక**

**రవాణా సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయి**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**2.50కిలోమీటర్ల నన్యాతండా-బేతంపూడి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**



గ్రామీణ ప్రాంతాలకు రవాణాసౌకర్యం మెరుగుపర్చేందుకు ముమ్మరంగా రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామని, రహదారుల నిర్మాణం, అభివృద్ధిపై ప్రేత్యేక ధ్రుష్టి సారించి అనతికాలంలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పంచాయతిరాజ్ రోడ్ల శాఖ రూ. 1.80కోట్ల నిధులతో మండలంలోని బేతంపూడి నుంచి నల్లవాగు మీదుగా నాన్యతాండా వరకు 2.50కిలోమీటర్ల బిటి రోడ్డు పనులకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన శంకుస్థాపన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రతి గ్రామానికి పక్కా రహదారి సౌకర్యం కల్పించి రవాణావ్యవస్థను మెరుగుపర్చడంతోపాటు గ్రామాలు, పట్టణాలను అనుసంధానించేందుకు నిరంతర కృషి జరుగుతోందని, రవాణా సౌకర్యం మెరుగుపడితేనే



గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. పంచాయతి రాజ్ శాఖా నుంచి నియోజకవర్గంలో 8.50కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి రూ. 15కోట్లు మంజూరయ్యాయని త్వరలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. రహదారులతోపాటు ప్రజల కనీస అవసరాలైన విద్యుత్ సౌకర్యం, వైద్యం, డ్రైన్ల, త్రాగునీటి వసతి కల్పించేందుకు చేసిన కృషి ఫలితంగా ఇప్పటివరకు 80శాతం మేర పనులు పూర్తికాగా, కొన్ని గ్రామాల్లో నిర్మాణదశలో ఉ న్నాయన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో సమస్యలులేని గ్రామాలు ఆవిష్కృతమవుతాయని, మునుపెన్నడూ లేని అభివృద్ధిని సాధించి చూపెడుతున్నామన్నారు. నిర్మాణ పనుల్లో కచ్చితంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదని దీనికి అధికారులే బాధ్యత వహించాల్సిఉంటుందని హెచ్చరించారు. శంఖుస్థాపనికు వచ్చిన ఎమ్మెల్యే కూనంనేనిని శాలువా, పూలమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ మండే హన్మంతరావు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు తాళ్లూరి.పాపారావు, ధర్మారావు, మూడు గణేష్, సిపిఐ నాయకులు కొమారి కృష్ణ, అనిల్ ఊకె నాగేశ్వరరావు సక్రం దండు సురేష్ కొమరయ్య ఆకుల వెంకన్న దొడ్డ వెంకన్న ప్రభుత్వ శాఖల అధికారులు మిత్రపక్షాల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు


**ఇందిరా సౌర గిరిజల వికాస పథకం అమలును వేగవంతం చేయాలి**

**ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి**

**సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**





రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉ న్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాజా ఫ్రూట్స్‌తోనే వేసవిలో ఆరోగ్యం..

## - మండే ఎండకు పండే రక్ష - పండ్లు, పండ్ల రసాలతో శరీరానికి పోషకాలు



మండే కాలమ్‌లో.. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.
మండే కాలమ్‌లో.. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.. ఆయా కాలాల్లో విరివిగా లభించే పండ్లను, పండ్ల రసాలనూ తీసుకోవడంతో ఆరోగ్యాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. అంతేకాదు ఈ ఎండాకాలంలో 'పండంటి' ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోవాలంటే 'మండే ఎండకు పండే రక్ష' అని మీరు తెలుసుకోక తప్పదు. అందుకే ఈ వేసవిలో లభించే పండ్లను, వాటిలో ఉండే పోషకాలను మీ కోసం అందిస్తున్నాం..

**పుచ్చకాయతో ఎంతో చలువ..**

వేసవిలో లభ్యమయ్యే పుచ్చకాయ శరీరాన్ని చల్లబరచడంలో బాగా ఉపకరిస్తుంది. అత్యధిక శాతం నీరు కలిగి ఉండే పుచ్చ ప్రధానంగా వేసవిలో ఎంతో మేలు చేస్తుంది. ముదురు ఎరుపు లేక గులాబీ రంగు పుచ్చకాయ గుజ్జులో కెరోటినాయిడ్స్, బీటా కెరోటిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని శరీరం 'ఏ' విటమిన్‌గా మార్చుకుంటుంది. ఇంకా పుచ్చకాయలో బీ6, 'సీ', పీచు పదార్థాలు బాగా లభిస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీర ఉష్ణోగ్రతను తొందరగా తగ్గించి చల్లబరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సుక్రోజ్, గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తాయి.

**పోషకాల సపోట..**

సపోట మంచి పౌష్టికరమైనదని వైద్యులు చెబుతారు. కాల్షియం, ఐరన్‌లు ఈ పండు లో సమృద్ధిగా లభిస్తాయి. బీ1, బీ6, బీ12తో పాటు విటమిన్ ఈ విటమిన్ కూడా సపోటలో లభిస్తుంది. ఈ పండులో నీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో వేసవి తాపం తీర్చడంలో బాగా ఉపకరిస్తుంది. జీర్ణం అయ్యేందుకు కాస్త ఎక్కువ సమయం తీసుకున్నా శరీరానికి ఎంతో మేలు చేసే పండుగా సపోటకు పేరుంది.

**దానిమ్మతో రక్తహీనత దూరం..**

దానిమ్మ పండు రక్తహీనతను దూరం చేస్తుంది. రక్తం సరిపడ లేక ఇబ్బంది పడుతున్న వారు దానిమ్మ రసాన్ని ప్రతి రోజూ ఓగ్లాసు తాగితే రక్త హీనత నుంచి బయటపడొచ్చు. అలాగే ఈ పండు వేసవిలో వడ దెబ్బ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ పండులో పొటాషియం 666 మిల్లీ గ్రాములు, పాస్ఫరస్ 102 మిల్లీగ్రా, మెగ్నీషియం 34 మిల్లీ గ్రా, కాల్షియం 28 మిల్లీ గ్రా ఉంటాయి.

**అరటితో జీర్ణం..**

అరటి పండు సులభంగా జీర్ణమై రక్తంలో కలుస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంలో బాగా పని చేస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గించి అధిక రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. మినరల్స్, పొటాషియం అరటిలో ఎక్కువగా లభిస్తాయి. ఈ పండులో 70.1 గ్రాముల నీరు ఉంటుంది. ప్రోటీన్లు 1.2 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, పిండిపదార్థాలు 27.2 గ్రాములు, కాల్షియం 17 మిల్లీ గ్రాములు, ఇనుము 0.4 మిల్లీ గ్రాములు, సోడియం 37 మిల్లీ గ్రాములు, పొటాషియం 88మిల్లీ గ్రాములు, జింక్ 0.15 మి.గ్రాలు, క్రోమియం 0.004 మి.గ్రాలు, కెరోటిన్ 78 మైక్రోగ్రాములు, థయామిన్ 0.0.5 మిల్లీ గ్రాములు, శక్తి 116 కిలో కాలరీలు ఉంటాయి.

**పైనాపిల్‌లో ఎన్నో విలువలు..**

పైనాపిల్‌లో బోలెడన్ని విలువలున్నాయి. 100 గ్రాముల పైనాపిల్(అనాస) పండులో 87.8 శాతం నీరు ఉంటుంది. 0.4 గ్రాముల ప్రోటీన్లుంటాయి. కొవ్వు 0.1 గ్రాము మాత్రమే ఉంటుంది. పిండి పదార్థాలు 10.8 గ్రాములు, కాల్షియం 20 మిల్లీ గ్రాములు వంద గ్రాముల పైనాపిల్‌లో లభిస్తాయి. అలాగే పాస్ఫరస్ 9 మిల్లీ గ్రాములు, ఇనుము 2.4 మిల్లీగ్రాములు, సోడియం 34.7 మిల్లీ గ్రాములు, పొటాషియం 37 మిల్లీ గ్రాములు, మాంగనీస్ 0.56 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 18 మైక్రో గ్రాములు, శక్తి 46 కిలో కాలరీలు ఉంటాయి. వేసవి కాలంలో చల్లదనాన్ని చేకూర్చే ఈ పండును ఎక్కువగా జ్యూస్ రూపంలోనే సేవిస్తారు.

**జామతో జీవకణాల వృద్ధి..**

జామ పండులో యాంటీ యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. జామ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇవి ఎంత ఎక్కువగా తింటే అంతమంచిదని వైద్యులు చెబుతున్నారు. మనిషి వయసుతోపాటే శరీరంలో ఉండే కొన్నిరకాల జీవ కణాలు పాడిబారిపోతాయి. జామలో ఉండే యాంటీ యాక్సిడెంట్లు ఈ ప్రత్యేకమైన కణాలను పాడవకుండా కాపాడుతాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఏర్పడే డీ-జనరేటివ్ వ్యాధులను, క్యాన్సర్ వ్యాధిని, ముసలితనాన్ని దరిచేరకుండా చేస్తుంది. బాగా ఎక్కువగా యాంటీ యాక్సిడెంట్లు లభించే 100 గ్రాముల పండులో 496 మిల్లీ గ్రాముల యాంటీయాంటీ యాక్సిడెంట్లు లభిస్తాయి.

**శరీర వేడి తగ్గించే కర్బూజ..**

దోస జాతికి చెందిన ఈ పండు తినడం వల్ల వేసవిలో ఎంతో చలువ చేస్తుంది. శరీరంలో వేడిని గణనీయంగా తగ్గించడంలో కర్బూజ దిట్ట. కేలరీలు లేని తీపిదనం కర్బూజలో లభిస్తుంది. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మలబద్ధకం, మూత్రనాళ సమస్యలు, ఎసిడిటీ, అల్సర్‌లాంటి సమస్యలున్నవారు ఈ పండు గుజ్జును తగిన నీళ్లలో కలుపుకుని తాగితే ఎంతో మేలు చేస్తుంది. ఆకలి పెంచడంతో పాటు అలసటా తీరుస్తుంది. రక్తపోటు, గుండె పనితనం పెంచడంలో బాగా సహకరిస్తుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా నివారిస్తుంది. ఎముకలకు బలం చేకూర్చడంతో పాటు శరీరానికి విటమిన్ 'సీ', ఫోలిక్ ఆమ్లం ఎక్కువగా అందుతాయి.

**యాపిల్‌కు సాటిలేదు..**

రోజుకో యాపిల్ తింటే అసలు డాక్టర్‌తో పనే ఉండదు. పెక్టిన్ అనే రసాయనం దండిగా లభించే ఈ పండు పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా ఎక్కువ కాలం తింటే బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెంది కొన్ని రకాల కొవ్వు ఆమ్లాల ఉత్పత్తిలో సాయం చేస్తుంది. యాపిల్ తినడం ద్వారా పేగులకు హాని చేసే సూక్ష్మక్రిముల నియంత్రణ జరుగుతుంది. అంతేకాదు దేహాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అవసరమైన బ్యూటీరేట్ రసాయనాన్ని యాపిల్ పండు ఉత్పత్తి చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రక్తాన్ని వృద్ధి చేయడంలో ఈ పండుకు మరేదీ సాటిరాదని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలోనూ చాలా ఉపయోగకరం.

**నిమ్మకు తిరుగులేదు..**

రోగ నిరోధక శక్తిని ఇనుమడింపజేయడంలో నిమ్మకు మరే పండూ సాటిరాదని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ యాక్సిడెంట్ గుణాలు వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని పెంచుతాయి. జీర్ణక్రియను వృద్ధి చేయడంతో పాటు చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది. ఇందులో పిండి పదార్థాలు 9 గ్రా, చక్కెర 2.5 గ్రా, పీచు పదార్థాలు 2.8 గ్రా, కొవ్వు పదార్థాలు 0.3 గ్రా, మాంసకృత్తులు 1.1 గ్రా, నీరు 89 గ్రా, విటమిన్ సి 53 మిల్లీ గ్రాములు, సిట్రస్ యాసిడ్ 5 గ్రాములు ఉంటాయి. ఎండా కాలంలో ప్రతీవ్యక్తికి నిమ్మ రసం ఎంతో ఉపశమనం ఇస్తుంది. శరీర ఉత్తేజానికి సహకరిస్తుంది.

**రక్త ప్రసరణ పెంచే ద్రాక్ష..**

ద్రాక్ష పండ్లలో రక్త ప్రసరణను పెంచే గుణముంది. శరీర వ్యవస్థల్లో కీలకమైన పాత్ర పోషించే మూత్ర పిండాల పనితనాన్ని పెంచడంతో పాటు కిడ్నీల్లో రాళ్లు రాకుండా ఈ పండ్లు కాపాడతాయి. అజీర్తి, మలబద్ధకం తగ్గించడంలో ద్రాక్ష పండ్లకు ఏవీ సాటిరావు. నోరు, గొంతు భాగాలకు ఈ పండ్లలో ఉండే అనేక విటమిన్లు, ఖనిజాలు రక్షణ కల్పిస్తాయి. వీటిలో ఉండే పాలిఫినాల్‌లు కొలెస్ట్రాల్‌ని అదుపు చేయడంలో, క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో సహకరిస్తాయి. సోడియం, ఉప్పు పదార్థాలు ద్రాక్షలో చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ద్రాక్ష పండ్ల ద్వారా శరీరానికి విటమిన్ 'సీ'తోపాటు విటమిన్ 'కే' కూడా అందుతుంది.


**బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలం..**

బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలంగా లభిస్తుంది. కెరోటిన్, ఏ, బీ, సీ, ఈ విటమిన్లు కూడా ఇందులో బాగానే లభిస్తాయి. ఇక ఖనిజాలు, ఫ్లేవోనాయిడ్లు, పొలేట్లు, పాంథోనిక్ ఆమ్లాలు, పీచు పదార్థాలు వంటి పోషకాలు బొప్పాయిలో దొరుకుతాయి. మామిడి తర్వాత అధికంగా 'ఏ' విటమిన్ బొప్పాయిలోనే లభిస్తుంది. బీ1, బీ2, బీ3, సీ విటమిన్, కాల్షియం, ఇనుము, భాస్వరంవంటి ఖనిజాలు బొప్పాయిలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే బిటాకెరోటిన్ కంటి సంబంధిత వ్యాధులు రాకుండా తోడ్పడుతుంది. అస్తమా, కీళ్ల వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

**మామిడితో మజా..**

మామిడిలో క్యాన్సర్ కణాలను అరికట్టే గుణం ఉంది. ఇందులో ఉండే పాలీఫినోల్ ఇందుకు ఉపకరిస్తుంది. తాజా మామిడిలో 15శాతం చక్కెర, ఒక శాతం మాంసకృత్తులు, ఏ,బీ,సీ విటమిన్లు ఉంటాయి. పిండి పదార్థాలు 17.00 గ్రాములు, చక్కెర 14.8 గ్రాములు, పీచు పదార్థాలు 1.8 గ్రాములు, కొవ్వు పదార్థాలు 0.27 గ్రా, మాంసకృత్తులు 51 గ్రా, థయామిన్ 0.058 గ్రా, సియాసిన్ 0.584 గ్రా, పాంటోథినిక్ ఆమ్లం 0.160 మిల్లీ గ్రా, విటమిన్ బీ6 0.134 మిల్లీ గ్రా, సీ విటమిన్ 27.7 మిల్లీ గ్రా, కాల్షియం 10 మిల్లీ గ్రా, ఇనుము 0.13 గ్రా, మెగ్నీషియం 9 గ్రా, బాస్వరం 11 మిల్లీ గ్రా, పొటాషియం 156 మిల్లీ మామిడి పండులో ఉంటాయి.

# ఈ అలవాట్లు మీ ఆరోగ్యానికి హానికరం..!





పౌష్టికాహారం తినడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, భోజనం చేసిన తర్వాత బ్రష్ చేయడం.. అన్నీ ఆరోగ్యకరమైన అలవాట్లు అనిపించవచ్చు. ఇవి హెల్తీ అలవాట్లే అయినా.. మన దైనందిన జీవితంలో పాటించే కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లు, మన శరీరానికి హాని చేస్తాయి. నిజానికి, కొన్ని ఆరోగ్యకరమైన రోజువారీ అలవాట్లు మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. మనం ఆరోగ్యం అని పాటించే.. అన్‌హెల్తీ హ్యాబిట్స్ ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

**తిన్న తర్వాత.. బ్రష్ చేయడం..**

కొంతమందికి తిన్న వెంటనే బ్రష్ చేసే అలవాటు ఉంటుంది. ఏదైనా ఎసిడిక్ ఆహార పదార్థా తిన్న తర్వాత.. అరగంట పాటు బ్రష్ చేయకూడదని నిపుణులు చెబుతున్నారు. నారింజ, ద్రాక్షపండ్లు, నిమ్మకాయ వంటి సిట్రిక్ యాసిడ్ ఉన్న పండ్లు.. పంటి ఎనామిల్‌ను బలహీనపరుస్తాయి. సిట్రస్ పండ్లు తిన్నతర్వాత.. బ్రష్ చేస్తే పళ్లపై ఎనామిల్ దెబ్బతింటాయి.

**వీకెండ్ రోజు ఎక్కువగా నిద్రపోతున్నారా..?**

వారం అంతా పని చేసి అలసిపోయి... కొంతమంది వీక్‌ఎండ్స్‌లో ఎక్కువగా నిద్రపోతూ ఉంటారు. జర్నల్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రినాలజీ మెటబాలిజమ్‌లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం వీక్‌ఎండ్‌లో అతిగా నిద్రపోవడం ఆరోగ్యానికి హాని చేస్తుంది.
దీని కారణంగా.. అనేక వ్యాధుల ముప్పు పెరుగుతుంది. వీక్ ఎండ్‌లో నిద్రను పూడ్చుకునే బదులు, ప్రతి రోజు రాత్రి 7 నుంచి 8 గంటలు ప్రశాంతంగా నిద్రపోండి.

**భోజనం స్కిప్ చేస్తున్నారా..?**

కొంతమంది బరువు తగ్గడానికి, క్యాలరీ ఇన్‌టెక్ తగ్గించుకోవడం కోసం మధ్యాహ్నం పూట భోజనం మానేస్తూ ఉంటారు. కాని ఈ అలవాటు మంచిది కాదు. ఒక పరిశోధన ప్రకారం, రోజంతా తరచుగా తినే వారి కంటే క్రమం తప్పకుండా భోజనం దాటవేసే వ్యక్తులు ఎక్కువ బరువు పెరుగుతారు. మధ్యాహ్న భోజనాన్ని స్కిప్ చేస్తే.. ఆకలి తర్వాత పెరుగుతుంది, దీని కారణంగా మీరు ఎక్కువగా తింటారు.



**వ్యాయామం తర్వాత ప్రొటీన్ షేక్..**

వ్యాయామం తర్వాత.. ప్రోటీన్ షేక్ తాగితే కండరాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది, నొప్పిని తగ్గిస్తుంది. కానీ మీరు పని తర్వాత, రాత్రి పూట వ్యాయామం చేసి ప్రొటీన్ షేక్ తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. భోజనం, ప్రొటీన్ రెండూ మీ కడుపుకు హెవీగా ఉంటాయి. ఇది జీర్ణం కావడమూ చాలా కష్టంగా ఉంటుంది.

యాపిల్ తొక్క తీస్తున్నారా..?

చాలా మంది ఆపిల్‌పై తొక్క తీసి తింటూ ఉంటారు. కానీ ఆపిల్ చర్మంపై దాదాపు రెండింతలు ఫైబర్, 25% ఎక్కువ పొటాషియం, 40% ఎక్కువ విటమిన్ ఎ ఉంటాయి. యాపిల్‌లోని దాదాపు 100% క్వెర్సెటిన్ పై తొక్కలో ఉంటుంది. యాపిల్ తొక్కతో పాటు తినాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు.

**ఈ అలవాట్లు మానుకోండి..**

చాలా మంది డైట్ సౌడా మంచిదని తాగుతూ ఉంటారు. డైట్ సోడా ఎక్కువగా తాగితే బరువు పెరిగే అవకాశం ఉంది.
జిమ్‌లో ఎక్కువ వ్యాయామం చేయడం మంచిదని భావిస్తారు, కానీ ఇలా చేయడం వల్ల కండరాలు రిపేర్ చేయడానికి సమయం దొరకదు, ఇది నిద్రకు భంగం కలిగించవచ్చు.
బాటిల్ వాటర్ తాగడం, బాటిల్‌లో బ్యాక్టీరియా, రసాయనాలు ఎక్కువగా ఉన్నాయని పరిశోధనలో తేలింది, బదులుగా ఫిల్టర్ చేసిన, శుద్ధి చేసిన పంపు నీటిని తాగండి.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# ఎండాకాలంలో మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే..!



వాతావరణం కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అందుకే ప్రతి సీజన్ లో గుండెను ఆరోగ్యంగా ఉంచే చిట్కాలను ఫాలో కావాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎద్దలు చాలా సరదాగా గడుపుతారు. అయినప్పటికీ వేడి మన ఆరోగ్యాన్ని ముఖ్యంగా మన గుండెను దెబ్బతీస్తుంది. వేడి గుండెను ఎన్నో రోగాల బారిన పడేస్తుంది. వేడి వాతావరణంలో రక్త నాళాలు విస్తరించడానికి, గుండె రక్తాన్ని పంప్ చేయడానికి బాగా కష్టపడుతుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. ఇది తేలికపాటి తలనొప్పి, మూర్ఛ, కొన్ని సందర్భాల్లో గుండెపోటుకు కూడా దారితీస్తుంది.
అంతేకాదు వేండి నిర్జలీకరణానికి దారితీస్తాయి. ఇది రక్తం గడ్డకట్టడం, గుండె దడ పెరగడం, గుండె ఒత్తిడి ప్రమాదాన్నిపెంచుతుంది. అందుకే ఎండాకాలంలో గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం హైడ్రేటెడ్ గా ఉండాలి. పలుచని, కాటన్ దుస్తులను వేసుకోవాలి. మీ శారీరక కార్యకలాపాల పట్ల జాగ్రత్త వహించాలి. మందును ఎక్కువగా తాగకూడదు. ఒత్తిడిని అదుపులో ఉంచుకోవాలి. ఎండాకాలంలో గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**హైడ్రేటెడ్ గా ఉండండి**

ఎండాకాలంవేడి మనకు సాధారణం కంటే ఎక్కువ చెమట పట్టేలా చేస్తుంది. ఇది నిర్జలీకరణానికి దారితీస్తుంది. నిర్జలీకరణం మీ రక్తం చిక్కగా మారడానికి కారణమవుతుంది. దీంతో మీ గుండె రక్తాన్ని పంప్ చేయడానికి బాగా కష్టపడుతుంది. అందుకే ఇలాంటి సమస్య రావొద్దంటే పుష్కలంగా ద్రవాలు ముఖ్యంగా నీటిని తాగడం చాలా ముఖ్యం. శారీరకంగా చురుగ్గా ఉంటే రోజుకు కనీసం 8 గ్లాసుల నీటిని తాగండి. మీరు హైడ్రేట్ గా ఉండటానికి పండ్లు, కూరగాయలు వంటి వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండే ఆహారాలను తినండి.

**శారీరక కార్యకలాపాలు**

ఎండాకాలంలో చాలా మంది బయటకు వెళ్లి స్విమ్మింగ్, హైకింగ్ లేదా బైకింగ్ వంటి కొన్ని శారీరక కార్యకలాపాలను ఆస్వాదిస్తుంటారు. కానీ ఇవి మీ గుండెను రిస్క్ లో పడేస్తాయి. ముఖ్యంగా గుండె జబ్బులు ఉన్నవారికి. మీరు ఏం చేయాలి? ఏం చేయకూడదో డాక్టర్ ను అడిగిన తర్వాతే చేయండి. ఏదైనా పని చేసేటప్పుడు మైకంగా అనిపించినా లేదా ఛాతీ నొప్పి వచ్చినా వెంటనే హాస్పటల్ కు వెళ్లండి.

**వాతావరణానికి తగ్గ దుస్తులు**

ఎండాకాలంలో మీ గుండెను రక్షించడానికి తగిన దుస్తులను వేసుకోవడం చాలా అవసరం. వదులుగా ఉండే, లేత రంగు దుస్తులు చల్లగా ఉండటానికి, మీ శరీరం వేడెక్కకుండా ఉండటానికి సహాయపడతాయి. టోపీలు, సన్ గ్లాసెస్ కూడా సూర్యుని హానికరమైన కిరణాల నుంచి మీ తల, కళ్లను రక్షించడానికి సహాయపడతాయి. మీరు ఎక్కువ సేపు బయట ఉంటే మీ చర్మాన్ని రక్షించడానికి సన్‌స్క్రీన్ ను ఉపయోగించండి. మందును అతిగా తాగడం అస్సలు మంచిది కాదు. ఎందుకంటే మందు మీ గుండె ఆరోగ్యాన్ని రిస్క్ లో పడేస్తుంది. మందును ఎక్కువగా తాగడం వల్ల అధిక రక్తపోటు, సక్రమంగా లేని హృదయ స్పందన, మీ గుండె కండరాలు దెబ్బతింటాయి. ఒకవేళ తాగినా లిమిట్ లోనే తాగండి. అలాగే హైడ్రేట్ గా ఉండండి. శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా గుండె విషయానికొస్తే.. ఒత్తిడి, ఆందోళన, నిరాశ అన్నీ మీ గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. అందుకే వీలైనంత ఎక్కువ సేపు రెస్ట్ తీసుకోండి. అలాగే పుస్తకాన్ని చదవడం, యోగా చేయడం, వాకింగ్ కు వెళ్లడం వంటి పనులను చేయండి.